నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 30, నవంబర్ 2025 16 పేజీలు



## అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

8లో...



# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

2లో..

- ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణ
- మొదటి విడతలో భారీగా నామినేషన్లు
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- నేటి నుంచి రెండో విడత నామినేషన్ల స్వీకరణ
- రెండో విడతలో సూర్యాపేట జిల్లాలో 8 మండలాల్లో, నల్లగొండ జిల్లాలో 10 మండలాల్లో నామినేషన్ల స్వీకరణ

కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)






5లో...

## కృష్ణా నదిలో లాహిరి లాహిరిలో

- టూరిస్టులతో బయలుదేరిన పల్గుణ లాంచ్..
- సాయంత్రానికి శ్రీశైలం చేరుకోనున్న లాంచ్....
- నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభం....
- దర్శనం అనంతరం రేపు మళ్లీ తిరిగి సాగర్ కు చేరుకొనున్న లాంచ్....

నాగార్జునసాగర్ ప్రభాతవార్త నవంబర్ 29..




## నామినేషన్ ప్రక్రియ పరిశీలన

కలెక్టర్ హనుమంత రావు.

9లో...

బొమ్మలరామారం నవంబర్ 29 ప్రభాతవార్త :

# బడుగులకు తగ్గిన రిజర్వేషన్లు



- బీసీ రిజర్వేషన్లు అమలులో తొలిసారి రొటేషన్ విధానంలో..
- తలకిందులైన ఆశావాహుల తలరాతలు
- పార్టీ పరంగా దక్కని బడుగులకు చోటు
- రిజర్వేషన్ల అమలు విధానంపై అసంతృప్తి
- ఉమ్మడి జిల్లాలో 2019 కంటే తగ్గిన 24 స్థానాలు

2 లో..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

బడుగులకు తగ్గిన రిజర్వేషన్లు..వారి ఆశలపై నీళ్లు చిమ్మిన రొటేషన్ విధానం...బీసీ రిజర్వేషన్ల అమలులో తొలిసారి రొటేషన్ విధానం ప్రవేశపెట్టడంతో స్థానిక రాజకీయ సమీకరణాలుతల కిందులయ్యాయి. గత ఎన్నికల్లో దక్కిన పీఠాలు ఈసారి మారిపోవడంతో అనేకమంది బలహీన వర్గాల ఆశావాహులు ఆశలు పూర్తిగా తలకిందులుఅయ్యాయి .ఒకప్పుడు తమకు దక్కుతుందని భావించిన స్థానాలు ఈసారి ఇతర కేటగిరీలకు వెళ్లిపోవడంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ రూరల్ నవంబర్ 29, ప్రభాతవార్త:

8లో...



# ముగిసిన నామినేషన్ల స్వీకరణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శనివారం ముగిసింది. ప్రశాంతంగా మొదటి విడత నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మూడవరోజు కూడా నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఈనెల 27న మొదటి రోజు సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీల సర్పంచులకు 207 నామినేషన్లు దాఖలు కాగా 1442 వార్డు సభ్యులకు 38 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అదేవిధంగా ఈనెల 28న సర్పంచుల స్థానాలకు 366 నామినేషన్లు దాఖలు కాగా వార్డు సభ్యుల స్థానాలకు 180 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నల్లగొండ జిల్లాలో ఈనెల 28న 14 మండలాల పరిధిలోని 318 గ్రామ పంచాయతీలకు 545 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మూడవ రోజు అయిన శనివారం కూడా భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. రాత్రి 9 గంటల వరకు అధికారులు వచ్చిన నామినేషన్లను లెక్కించే పనిలో ఉన్నారు.నేటి నుంచి రెండవ విడత నామినేషన్లను స్వీకరిస్తారు. డిసెంబర్ 14న పోలింగ్ జరుగుతుంది. సూర్యాపేట జిల్లాలో రెండవ విడత లో 8 మండలాల పరిధిలోని 181 గ్రామాలు, 1628 వార్డులకు నేటి నుండి నామినేషన్లను స్వీకరిస్తారు. మోతే మండలంలో 29 గ్రామ పంచాయతీల సర్పంచులు 262 వార్డులకు, చివేముల మండలంలో 32 గ్రామపంచాయతీ సర్పంచులకు 258 వార్డు సభ్యుల స్థానాలకు, పెన్ పహాడ్ మండలంలో 29 గ్రామాలు 256 వార్డులు, చిలుకూరు మండలంలో 17 గ్రామాలు 158 వార్డులు, కోదాడ మండలంలో 16 గ్రామాలు 158 వార్డులు, అనంతగిరి మండలంలో 20 గ్రామాలు 178 వార్డులు, మునగాల మండలంలో 22 గ్రామాలు 210 వార్డులకు, నడిగూడెం మండలంలో 16 గ్రామాలు 148 వార్డులకు నామినేషన్లను నేటి నుంచి స్వీకరిస్తారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల స్వీకరణకు 49 క్లస్టర్ గ్రామపంచాయతీల లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రెండవ విడతలో నల్లగొండ జిల్లాలో 10 మండలాల పరిధిలోని 282 గ్రామ పంచాయతీల సర్పంచులకు 2418 వార్డులకు నేటి నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. అడవిదేవులపల్లి మండలంలో 13 గ్రామాలు 108 వార్డులకు, అనుమల మండలంలో 24 గ్రామాలు 202 వార్డులకు, దామరచర్ల మండలంలో 35 గ్రామాలు 302 వార్డులు, మాడుగుల పల్లి మండలంలో 28 గ్రామాలు 238 వార్డులు, మిర్యాలగూడ మండలంలో 46 గ్రామాలు 394 వార్డులు, నిడమనూరు మండలంలో 29 గ్రామాలు 256 వార్డులు, పెద్దవూర మండలంలో 28 గ్రామాలు 244 వార్డులు, తిరుమలగిరి సాగర్ మండలంలో 35 గ్రామాలు 288 వార్డులు, త్రిపురవరం మండలంలో 32 గ్రామాలు 270 వార్డులు, వేములపల్లి మండలంలో 12 గ్రామాలు 116 వార్డుల స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల స్వీకరణ మెటీరియల్ ఎన్నికల సిబ్బందికి శనివారం అందజేశారు. సమావేశాలు నిర్వహించి సూచనలు చేశారు. ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విధులు నిర్వహించాలని సూర్యాపేట జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ అన్నారు. శనివారము జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికలపై ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎక్స్పెండిచర్ బృందాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బాధ్యతాయుతంగా ఖచ్చితమైన సమాచారాన్ని అందజేయాలని ఆయన సూచించారు. ప్రతిరోజు నివేదికలు పంపాలన్నారు. ఎన్నికలకు సంబంధించి అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వీడియోగ్రఫీ చేయాలన్నారు. పదివేల రూపాయలకు మించి ఆర్టికల్స్ తీసుకెళ్తున్న 50 వేలకు మించి నగదు తీసుకెళ్లే వారి వాహనాలను సీజ్ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలన్నారు. అదేవిధంగా నల్లగొండ మండలంలోని దండం పల్లి గ్రామంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. తిప్పర్తి మండలం లో మామిడాల, పజ్జూరు గ్రామపంచాయతీలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసి ఆమె మాట్లాడారు. అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో బ్యాంకు ఖాతా కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించని పక్షంలో నామినేషన్ల పరిశీలన సమయం వరకు అందజేయవచ్చు అని తెలిపారు. దాఖలైన నామినేషన్లు అన్ని టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. సూర్యాపేట జిల్లాలోని నాగారం, తిరుమలగిరి మండల కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ పరిశీలించారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# చివరి రోజు ఆగని నామినేషన్ల జోరు

**తొలి విడత ముగిసిన నామినేషన్ల ఘట్టం**

**మలి విడత ఎన్నికలకు నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ**

**సర్పంచుల స్థానాలకు 844 ,వార్డు స్థానాలకు 2450 నామినేషన్లు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

శనివారం సాయంత్రం తొలివిడత నామినేషన్ల ఘట్టం యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగిసింది . నేడు రెండో విడత నిర్వహించనున్న గ్రామపంచాయతీలకు నామినేషన్ల స్వీకరణ షెడ్యూల్ ను విడుదల చేశారు . ఇదిలా ఉంటే తొలి విడత ఎన్నికలు జరగనున్న యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మండలాల్లో నామినేషన్ల స్వీకరణ చివరిరోజు సైతం పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు పోటాపోటీగా శనివారం నామినేషన్లను దాఖలు చేశారు. చివరి రోజు అదే జోరు...చివరి రోజు అయినా శనివారం 440 మంది అభ్యర్థులు సర్పంచ్‌పదవికి వార్డు స్థానాలకు గాను 1776 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు లు చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో తొలి విడత ఆరుమండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్‌విడుదల అయింది .తొలి విడత ఆలేరు మండలంలో16 గ్రామ పంచాయతీల గాను 101నామినేషన్లు,140 వార్డు స్థానాలకు గాను 278నామినేషన్లు,రాజాపేట మండలంలో 23 గ్రామ పంచాయతీలకుగాను 89నామినేషన్లు, 206 వార్డు స్థానాలకు గాను 524నామినేషన్లు, యాదగిరిగుట్ట మండలంలో23 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు గాను 129నామినేషన్లు, 198 వార్డు స్థానాల గాను 564 నామినేషన్లు, ఆత్మకూరు మండలంలో 23గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను158నామినేషన్లు, 192 వార్డు స్థానాల గాను 433నామినేషన్లు, బొమ్మల రామారం మండలంలో35 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 171 నామినేషన్లు, 284 వార్డు స్థానాల గాను 524 నామినేషన్లు, తుర్కపల్లి మండలంలో 33గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల కుగాను 198నామినేషన్లు, 266 వార్డు స్థానాల గాను 237నామినేషన్ల చొప్పున మొత్తం కలిపి 153 సర్పంచ్‌స్థానాలకు 844నామినేషన్ దాఖలుగాక అదే 1286వార్డు స్థానాల కు గాను 2450 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# బడుగులకు తగ్గిన రిజర్వేషన్లు

**బీసీ రిజర్వేషన్లు అమలులో తొలిసారి రొటేషన్ విధానంలో..**

**తలకిందులైన ఆశావాహుల తలరాతలు**

**పార్టీ పరంగా దక్కని బడుగులకు చోటు**

**రిజర్వేషన్ల అమలు విధానంపై అసంతృప్తి**

**ఉమ్మడి జిల్లాలో 2019 కంటే తగ్గిన 24 స్థానాలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

బడుగులకు తగ్గిన రిజర్వేషన్లు..వారి ఆశలపై నీళ్లు చిమ్మిన రొటేషన్ విధానం...బీసీ రిజర్వేషన్ల అమలులో తొలిసారి రొటేషన్ విధానం ప్రవేశపెట్టడంతో స్థానిక రాజకీయ సమీకరణాలుతలకిందులయ్యాయి. గత ఎన్నికల్లో దక్కిన పీఠాలు ఈసారి మారిపోవడంతో అనేకమంది బలహీన వర్గాల ఆశావాహులు ఆశలు పూర్తిగా తలకిందులుఅయ్యాయి .ఒకప్పుడు తమకు దక్కుతుందని భావించిన స్థానాలు ఈసారి ఇతర కేటగిరీలకు వెళ్లిపోవడంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సంగతి దేవుడెరుగు పాత రిజర్వేషన్ పద్ధతిలో అమలు చేయడం గతంలో ఎన్నటి లేని విధంగా రొటేషన్ విధానంలో రిజర్వేషన్లు అమలు చేయడంతో బీసీల సీట్లకు గణనీయంగా గండి పడ్డట్లు కనిపిస్తుంది.తలకిందులైన తలరాతలు..ఈ రొటేషన్ విధానం కారణంగా పలుచోట్ల రెండు దశాబ్దాలుగా ఆ స్థానాలపై ఆధారపడి రాజకీయంగా ఎదిగిన బడుగు, బలహీన వర్గాల నాయకులు ఒక్కసారిగా అంచులకు నెట్టబడ్డారు. వాళ్లకు పార్టీ ఇవ్వాలనుకున్నా రిజర్వేషన్ కారణంగా అవకాశం లేకుండా పోయింది. గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి వరకు పలువురి రాజకీయ భవిష్యత్ ఒక్క రాత్రిలోనే మారిపోయిందని నాయకులు వాపోతున్నారు.

పార్టీ పరంగా దక్కని బడుగులకు చోటు...

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి స్థానిక సంస్థలకు వెళ్తామని ఇచ్చిన నేతల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయినట్లు కనిపిస్తుంది. ఇదిలా ఉంటే 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీసీలకు 337 స్థానాల కేటాయిస్తే ప్రస్తుతం వాటి సంఖ్య 313 కేపరిమితం అయింది . ఇందులో నల్గొండ జిల్లాలో 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 164 స్థానాలు బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తే ప్రస్తుతం 24 స్థానాలు 140 స్థానాలకే పరిమితమైంది . అదే సూర్యాపేట జిల్లాలో 2019లో 65 స్థానాలు బీసీలకు రిజర్వ్ చేస్తే అదనంగా మరో మూడు స్థానాలు ప్రస్తుతం పెరగడంతో వాటి సంఖ్య 68కుచేరింది .అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 2019లో బీసీలకు 108 స్థానాలు కేటాయిస్తే ప్రస్తుతం జిల్లాలో నూతనంగా ఏడు గ్రామపంచాయతీ స్థానాలు పెరిగిన కేవలం 105 స్థానాలకే పరిమితం చేశారు. వాస్తవంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులు లేకుండా కొనసాగుతుండడంతో పార్టీ పరంగా బీసీలకు ఎలా 42 శాతం రిజర్వేషన్ వర్తింపచేయాలో అధికార పార్టీ నేతలకే అంతు చిక్కని సమస్యగా తయారయింది.కొన్ని చోట్ల పార్టీగా ఎంత శ్రమ చేసినా, ఎంత బలహీన వర్గం అయినా, రిజర్వేషన్ రొటేషన్ కారణంగా సీటు నిలబడకపోవడం వల్ల ఆ వర్గాలకు ప్రాతినిధ్యం తగ్గిపోయింది. మేము బడుగులమని చెప్పుకుంటే సరిపోదా? మాకు రిజర్వేషన్ కోత ఎందుకు?అంటూ కొన్ని సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

రిజర్వేషన్ల విధానంపై అసంతృప్తి వెల్లువ..

కొత్త రొటేషన్ విధానం అమలు విధానం పట్ల బలహీన వర్గాల్లో అసంతృప్తి తీవ్రంగా వ్యక్తమవుతోంది. ఈ సామాజిక వర్గాలకు చెందిన అనేక సంఘాలు ఈవిధానాన్నిపునర్విమర్శించాలని, ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి వాస్తవ పరిస్థితులను శాస్త్రీయంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నాయి. బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42శాతం నుంచి తగ్గించి పాత విధానంలో రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు రొటేషన్ విధానాన్ని అమలు చేయడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల సంఖ్య నూతనంగా పెరిగినప్పటికీ 2019లో జరిగిన ఎన్నికల్లో బీసీలకు అమలు చేసిన రిజర్వేషన్ సంఖ్యకు తక్కువగానే బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయడంతో బడుగు ,బలహీన వర్గాల కేటగిరి నుంచి పోటీ చేయాలకునే నేతల ఆశలు పూర్తిగా తలకిందులుగా మారాయి. కాగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే బీసీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 591 స్థానాలు దక్కే అవకాశాలుంటే రిజర్వేషన్ల శాతం 50 శాతం దాటోదన్న న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రస్తుతం కొనసాగుతున్న రిజర్వేషన్ల విధానంతో వాటి సంఖ్య 313 పడిపోవడంతో 278 స్థానాలు కోల్పోవాల్సిన వాతావరణం నెలకొన్నది.

రొటేషన్ విధానంలో రిజర్వేషన్లు....

రిజర్వేషన్ రొటేషన్ ప్రభుత్వం ఉద్దేశించినట్టుగా అవకాశాల పంపిణీ జరపాలని లక్ష      ్యంగా పెట్టుకున్నా, వాస్తవానికి ప్రభావవంతమైన, సంఖ్యాబలం ఉన్న వర్గాలకే లాభం చేకూరుతోందని ఓ వాదన బలంగా వినిపిస్తోంది. అత్యంత వెనకబడిన వర్గాలు (అతీ!!బీసీలు) ఇప్పటికే ప్రాతినిధ్యం కోసం పోరాడుతుండగా, ఈ రొటేషన్ వల్ల మరింత వెనుకబడినట్లు వేసవెక్కుతున్నాయి.ఈ రొటేషన్ వల్ల అవకాశాలు కాగితం మీద మారినట్టే కాని, గ్రౌండ్‌లో మార్పు పెద్దగా లేదని కొందరు నిపుణుల అభిప్రాయం.ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందా?బలహీన వర్గాలు సంఘాలు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

‘ప్రతి ఐదేళ్లకు రిజర్వేషన్ మార్చడం సరి..

కానీ దాని ప్రభావ అధ్యయనం ఎక్క?” అని ప్రశ్నిస్తున్నారు. రిజర్వేషన్ రొటేషన్ పద్ధతి సిద్ధాంతంగా సమానత్వాన్ని లక్ష      ్యంగా పెట్టుకున్నా, ప్రాక్టికల్‌గా బలహీన వర్గాలకు అది మరొక కొత్త సవాలుగా మారింది. వారి ఆశల మీద పడ్డ ఈ రొటేషన్ నీడ త్వరలో తొలగుతుందా? లేక మరింత సంక్లిష్టతలకు దారితీయనుందా? రాబోయే ఎన్నికల ప్రకటనలతో పాటు ఈ ప్రశ్నలకు సమాధానాలు వెలుగులోకి రానున్నాయి.



## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార శాఖ ఉద్యోగులు కీలక పాత్ర

**నల్గొండ .ప్రభాతవార్త .నవంబర్ 29.** సమాచార శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ పొందుతున్న జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చిట్టి మల్ల శ్రీనివాస్ పదవీ విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ సమాచార శాఖలో చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్యం కల్పించిన సమయం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమల్లోకి వచ్చిన ప్రస్తుత కాలము వరకు వివిధ దశలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి తన వంతు కృషిచేసిన సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ను అభినందించారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సూర్యాపేట జిల్లా ఉపకార నిర్వాహక సమాచార



ఇంజనీరు మల్లేశం,మల్టీజోన్ 2 సూపరింటిండెంట్ ఖాజా మోహియుద్దిన్, విశ్రాంత డిపిఆర్ఓ పివి రావు ,తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి నల్గొండ, సూర్యపేట ఉపకార నిర్వాహక సమాచార ఇంజనీర్ కార్యాలయ సిబ్బంది, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, మీడియా ప్రతినిధులు పదవీ విరమణ పొందుతున్న శ్రీనివాసులు ను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు

### ఒకే పార్టీ నుంచి ఇరువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మొదటి విడతలో భాగంగా డిసెంబర్ 11న పోలింగ్ సంబంధించి నామినేషన్ల ప్రక్రియ నేటితో పూర్తయింది . నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ అభ్యర్థుల విషయంలో వర్గ పోరు ప్రారంభమైంది. స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం చివరి వరకు పార్టీ అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా నామినేషన్లు దాఖలు చేశారు.మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున తమ క్యాడర్ను కాపాడుకుంటూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు పట్టణ కేంద్రానికి చెందిన దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మరియు పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్. గతంలో ఒక పర్యాయం సర్పంచిగా,మరో పర్యాయం జడ్పిటిసిగా ప్రజలకు సేవలు అందించి అందరి మన్నలను పొందారు దూదిమెట్ల సత్తయ్య యాదవ్. కాగా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి నిర్ణీత వయసును పరిగణిస్తే ఇది తనకు చివరి పోటీగా గుర్తించి ప్రజలకు సేవలు చేసుకునే అవకాశాన్ని తనకు కల్పించాలని కోరుతూ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎన్నికలలో పోటీకి నిర్ణీత వయసు ప్రకారం తన రాజకీయ జీవితంలో ఇది చివరి పోటీ గా భావించి ప్రజలు మరియు స్థానిక శాసనసభ్యులు తనకు మద్దతునిచ్చి ప్రజాసేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతలో దాగివున్న శక్తిని గుర్తించి అనేక రంగాలలో యువతకు కల్పిస్తున్న అవకాశాల తో నేడు రాష్ట్రం అగ్రస్థానంలో అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని, ఈ కోవలోని రాజకీయాలలో కూడా యువత చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపుమేరకే గత కొన్ని సంవత్సరాలుగా నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్న జేరిపోతుల భరత్ నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు నేరుగా అందే విధంగా,ఎంతోమంది దీని వల్ల లబ్ధి పొందే విధంగా ఎంతో కృషి చేశారు. ఆయన నార్కట్పల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేస్తానంటూ నేడు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. శనివారం ఆప్తులు, అనుచరులతో కలిసి బ్యాండ్ భాజాలతో,బాణాసంచా కాల్చుకుంటూ ర్యాలీగా గ్రామపంచాయతీ కార్యాలయానికి బయలుదేరి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం కు అత్యంత సన్నిహితులుగా ఉన్న దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జెరిపోతుల భరత్ ఇద్దరూ ఒకే పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేయడంతో పట్టణ కేంద్రంలో ఎన్నికల వాతావరణం జోరు అందుకుంది.గ్రామమంతట ఈ ఇద్దరిలో ఎవరు గెలుస్తారని అంశంపై వాడి వేడి చర్చలు కొనసాగుతూ ఉన్నాయి. కాగా కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు తమ అభ్యర్థి ఎవరు అనేది పూర్తిగా ప్రకటించకపోవడంతో ఒకే వర్గానికి చెందిన ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయడం పట్ల సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఖచ్చితంగా ఇది ఎమ్మెల్యేకు పెద్ద పరీక్ష వంటిది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి అయ్యేలోపైన స్పష్టత వస్తుందో ఏమో వేచి చూడాలి మరి. అప్పటికి ఎటువంటి స్పష్టత వస్తుందో లేదో అని సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనితో స్థానిక సంస్థల పోరు వేడెక్కింది. ఎవరికి వారే తమ తమ పంథాలలో ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. మరి పార్టీ అభ్యర్థి పై స్పష్టత వస్తుందో లేదో, చివరిదాకా వేచి చూడాలి అని ప్రజలు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా నామినేషన్ల ప్రక్రియ పూర్తయిపోయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ నుండి ఒక అభ్యర్థి కూడా సర్పంచి పదవికి నామినేషన్ దాఖలు చేయకపోవడం గమనార్హం. దీంతో నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ ఉనికి తగ్గిపోయిందా అనే అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ఇతర గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినప్పటికీ మేజర్ గ్రామపంచాయతీ అయినా నార్కట్పల్లిలో సర్పంచి పదవికి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోవడం పట్ల పలు అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. గత కొన్ని రోజులుగా మండల బిఆర్ఎస్ పార్టీలో కూడా వర్గ పోరు చెలరేగడంతో సర్పంచి పదవికి ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవచ్చు అని అనుమానాలు అందరిలో కలుగుతున్నాయి.

## జిల్లా కమిటీ సమావేశాలను విజయవంతం చేయండి

.....కోట్ల యాదగిరి



**చింతపల్లి (పి.ఏ.పల్లి)నవంబరు 29ప్రభాత వార్త:** టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి పిలుపునిచ్చారు..శనివారం మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం లో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ సమావేశాల గోడపత్రికను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధ్యాయ,విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా తిప్పర్తి మండల కేంద్రంలోని కె ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ అమరజీవి కామ్రేడ్ గంట నర్సి రెడ్డి ప్రాంగణం లో ఆదివారం నిర్వహించబోయే జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి గారు, రాష్ట్ర నాయకత్వం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి,వెంకట్, విచ్చేస్తున్నట్టు తెలిపారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా నాయకులు గనిమళ్ల శ్రీరాములు, మండల ఉపాధ్యక్షురాలు శశిరేఖ ,మండల సీనియర్ నాయకులు సుందరయ్య, పద్మ, జ్యోతి, దైవ కుమారి, రేవతి,నరసింహా, గణేష్, సైదయ్య, శ్రీధర్,లింగయ్య, క్రాంతి, సుధాకర్ రెడ్డి, విశ్వనాథం సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్....

**చింతపల్లి(పి.ఏ.పల్లి) నవంబరు 29ప్రభాత వార్త :**



విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేవరకొండ డివిజన్ సెక్రెటరీ వట్టేపు శివకుమార్ అన్నారు. శనివారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అధితిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మొట్టమొదటి ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు, విద్యార్థులు పాఠశాల దశలోని నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని తమ ఉన్నత విద్యాభివృద్ధికి బాటలు వేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, హాస్టల్లో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు చలి దుప్పట్లు సకాలంలో అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ శంశోద్దిన్, ఏఎస్ఎఫ్ నాయకులు భాను, కమిటీ సభ్యులు సింధు, హారిక, అఖిల్, సింధుజ, మహేశ్వరి, అక్షయ, జువేరియా, చందన, గీత, మేఘన, ఫాతిమా, అఖిల్, వంశీ, గౌతమ్, విగ్నేష్, అన్వేష్, హరిప్రసాద్, శివ, శంకర్, గణేష్, శ్రావణ్, కిరణ్, భువన ప్రసాద్, రాకేష్, ఆనంద్, అక్షిత్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## తొరగల్ సర్పంచ్ అభ్యర్థిగా చిర్రబోయిన యాదయ్య నామినేషన్

**నల్గొండ రూరల్ నవంబర్ 29, ప్రభాతవార్త:**



నల్గొండ మండల పరిధిలోని తొరగల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిర్రబోయిన యాదయ్య తన మద్దతుదారులతో కలిసి శనివారం మండలంలోని మేళ్ళ దుప్పలపల్లి ఎన్నికల నామినేషన్ క్లస్టర్లో రిటర్నింగ్ అధికారి యుగంధరాచారి కి నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. వారు మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు. గ్రామంలో రోడ్లు, విద్య, పారిశుద్ధం, విద్యుత్ తదితర సమస్యల సాధనకై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, ప్రసాద్, సైదులు, ఎల్లయ్య, సూరయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ఎల్లవేళలా వాసవి క్లబ్ ముందుంటుంది

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29**

దైవసేవైనా,సమాజసేవైనా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎల్లవేళలా ముందుంటుందని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నార్కెట్పల్లి మండల మాజీ అధ్యక్షుడు దేవరశెట్టి నారాయణ అన్నారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయానికి నార్కెట్పల్లి మండల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ తరఫున పెద్ద గ్యాస్ స్టవ్,ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలీలకు అందజేశారు. దేవాలయంలో నిత్యం నిర్వహిస్తున్న కల్యాణోత్సవాలు, సుదర్శన హోమములు,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు వంటలు చేయడానికి వీలుగా ఉండేందుకు వాసవి క్లబ్ వారు ఈ స్టవ్ ను విరాళంగా అందజేశారు. ఆలయాల అభివృద్ధికి దాతలు ఈ విధంగా ముందుకు రావడం పట్ల దేవాలయ చైర్మన్ అర్చకులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పల్లెర్ల ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి మంచికంటి సంతోష్, చార్టర్ ప్రెసిడెంట్ దేవరశెట్టి నారాయణ,గుడి అధ్యక్షుడు దోసపాటి ప్రసాద్, ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్,బండారు మురళి, బండారు రమేష్, బండారు రవిశంకర్, పసునూరి శివరాం,సామ కొండల్ రెడ్డి,పాలకూరి రమేష్, అయిత రాజు రమేష్, అర్చకులు కారంపూడి కృష్ణమాచారి,కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి





**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త:**

రాష్ట్రం లోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదేశి రామారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రం లో జరిగిన టిపియుయస్ మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్ సీ కమిటీ గడువు ముగిసి రెండు సంవత్సరాలు పూర్తి అయినందున పెరుగుతున్న ధరల కు అనుగుణంగా ఫిట్మెంట్ ను ప్రకటించి నూతన పీ ఆర్ సీ ని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల టిపియూఎస్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జడ్ పీ హెచ్ యస్ నడిగూడెం లో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న జుట్టుకొండ నవీన్ మండల శాఖ టిపియూఎస్ అధ్యక్షులుగా, జడ్ పీ హెచ్ యస్ సిరిపురం లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కొండపల్లి వేణు గోపాల్ రావు మండల శాఖ ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సుందరి శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమావేశంలో సుధాకర్, ఫణి కుమార్, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్, శ్రీధర్, నరేష్, నవీన్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త :**

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారము స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ హోదాలలో విద్యార్థులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల పోస్టులలో చక్కగా విధులను నిర్వహించారు. ఎంఈఓ బాజా ఉపేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం ద్వారా ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత విద్యార్థులకు అవగతం అవుతుందన్నారు. విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామదాసు, సుధాకర్, రాంబాబు, వీరబ్రహ్మం, శ్రీనివాసరావు, రమేష్, జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల మెటీరియల్ పంపిణీ



**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త :**

మండలంలో గ్రామపంచాయతీ సర్పంచుల, వార్డు సభ్యులకు ఎన్నికలు రెండో విడతలో జరగనున్నాయి. ఈ మేరకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెటీరియల్ పంపిణీ చేశారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి మెటీరియల్ను ఎన్నికల సిబ్బంది తీసుకున్నారు. స్టేజ్ వన్ ఆర్ వో లు, స్టేజ్ వన్ ఏఆర్ఓ లకు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

**... కోదాడ, నవంబర్ 29, ప్రభాతవార్త :**



ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అద్దూరు కాలనీ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన షేక్ జానీ పాషా (25) కోదాడ కు ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో అద్దూరు కాలనీ వద్ద ఎటువంటి సూచికలూ, లైటింగూ లేకుండా నిలిపి ఉంచిన ట్రాక్టర్ను ఢీ కొట్టినట్లు తెలిపారు . ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన జాని పాషా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకొన్న రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌పై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. రోడ్డుపై వాహనాలను సూచికలు లేకుండా నిలిపివేయడం తరచూ ప్రమాదాలకు దారితీస్తోందని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి: ప్రత్యేక అధికారి శిరీష



**మునగాల ,నవంబర్ 29, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని ప్రత్యేక అధికారి శిరీష పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులు సిద్ధం కావాలన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్య పరచాలన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీలో నామినేషన్ ప్రక్రియ మొదలు ఎన్నిక నిర్వహించేంత వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత యుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ నరేష్ ఉపాధ్యాయుల వప్పుల. వీరబాబు, ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ స్థానానికి పోటీకై ఉద్యోగానికి రాజీనామా.

**... కోదాడ నవంబర్ 29 ప్రభాతవార్త..**



స్థానిక సంస్థల ఎన్నికలు ప్రక్రియలో భాగంగా సర్పంచ్ పదవులకు జరగనున్న నేపథ్యంలో మండల పరిధిలో ని గుడిబండ గ్రామపంచాయతీకి సర్పంచిగా పోటీ చేసేందుకు గ్రామానికి చెందిన కోదాడ పట్టణంలో ఎస్సైగా పనిచేస్తున్న పులి వెంకటేశ్వర్లు తన ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు శనివారం తెలిపారు. 1989లో పోలీస్ విభాగంలో ఉద్యోగిగా చేరిన తాను 2026 ఏప్రిల్ లో పదవీ విరమణ పొందనున్నట్లు తెలిపారు. తాను పుట్టిన ఊరికి సేవ చేసి రుణం తీర్చుకునేందుకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. గుడిబండ గ్రామ ప్రజలు తన విజయానికి సహకరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అభ్యర్థుల ఎంపికకు కసరత్తు

**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచులు, వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకు వివిధ పార్టీల నాయకులు కసరత్తు చేస్తున్నారు. మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి. రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఈ మేరకు మండలంలో ఐదు క్లస్టర్ గ్రామాలను నామినేషన్ల స్వీకరణకు నిర్ణయించారు. దీంతో వివిధ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపికలో తల మునకలయ్యారు. గ్రామస్థాయిలో సమావేశాలను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మండల స్థాయిలో కూడా సమావేశాలు నిర్వహించి అభ్యర్థుల ఎంపికకు ఏకాభిప్రాయం వచ్చేలా చూస్తున్నారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, బిజెపి, వామపక్షాల పార్టీల నాయకులు వారం రోజులుగా అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించారు. పలుచోట్ల ఏకగ్రీవం చేసేందుకు వివిధ పార్టీల నాయకులు కృషి చేస్తున్నారు. అనవసరపు ఖర్చు చేసే దానికంటే ఏకగ్రీవం చేసుకుంటే బాగుంటుందని ఆలోచనతో ఏకాభిప్రాయానికి వస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో కూడా వివిధ పార్టీల నాయకులు సమావేశాలు నిర్వహించారు. పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పార్టీల నియోజకవర్గాల ఇన్చార్జిలు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు.

## ప్రవర్తన నియమావళి పాటించాలి

**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త :**

మండలంలో నేటి నుంచి రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతున్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు 148 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల స్వీకరణ నేడు అయిదు క్లస్టర్ గ్రామాలలో ప్రారంభమవుతుందని నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులు నియమ నిబంధనలు పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం నుండి 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు.

## ఎన్నికల్లో సత్తా చాటాలి

**నడిగూడెం, నవంబర్ 29, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని మండల బిజెపి అధ్యక్షుడు బందారు వీరబాబు యాదవ్ అన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో పలు గ్రామాలకు బిజెపి సర్పంచులు అభ్యర్థులను ఎంపిక చేశారు. రామాపురం, చెన్నకేశవపురం, సిరిపురం, వల్లపురం, శ్రీరంగాపురం, చాకిరాల, నారాయణపురం, రత్నవరం గ్రామాలలో పోటీ చేసే బిజెపి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు మండల బిజెపి అధ్యక్షుడు బందారు వీరబాబు యాదవ్ అన్నారు. ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో బిజెపి పుంజుకుందని ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి మెజార్టీ సర్పంచుల స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవికి వేలం నిర్వహిం చారనే ప్రచారం అవాస్తవం

**కామేపల్లి,నవంబర్ 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జోగ్గూడెం పంచా యతీ సర్పంచ్ పదవికి వేలం నిర్వహిం చారనే ప్రచారం అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హట్కర్ శంకర్,సీనియర్ పార్టీ నాయకులు జర్పల పుల్ సింగ్,భూక్య లక్ష్మణ్ అన్నారు.శని వారం వారు కామేపల్లి లో విలేకరులతో మాట్లాడారు.సర్పంచ్ తోపాటు వార్డు స భ్యుల పదవులకు ఆశావాహులందరూ ఆదివారం నామినేషన్ వేసేందుకు సమా యత్తం అవుతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు జర్పల ఉద య్,జర్పల గణేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నలమల్ల అడవి అందాల నడుమ ప్రారంభమైన నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణం..

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త నవంబర్ 29..**

**కృష్ణా నదిలో లాహిరి లాహిరిలో..**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త నవంబర్ 29**

. నవంబర్ 29 నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ టూ శ్రీశైలం లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభమైంది. సాయంత్రానికి లాంచ్ శ్రీశైలం చేరుకోనుంది. దర్శనం అనంతరం రేపు మళ్లీ లాంచ్ తిరిగి సాగర్ కు చేరుకొనుంది. టూరిస్టులతో పల్లుణ లాంచ్ బయలుదేరింది. కృష్ణమ్మ పరవళ్లు.. మరోవైపు చుట్టూ కొండలు.. ఇంకొంచెం ముందుకు వెళితే నలమల్ల అడవి అందాలు.. ఒకటి కాదు ఎన్నో ప్రకృతి అందాలు. అదే సమయంలో, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ చేయవచ్చు. ఇందుకోసం తెలంగాణ టూరిజం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది.నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు టూర్ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది.కృష్ణానదిలో లాంచీ ప్రయాణానికి తెలంగాణ టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నేటి నుంచి "నాగార్జునసాగర్ టు శ్రీశైలం" లాంచీ ప్రయాణం ప్రారంభం అయింది. కృష్ణానది ఒడిలో.. నల్లమల్ల కొండల పచ్చని




ప్రకృతి మధ్యన సాగే "నాగార్జునసాగర్ టు శ్రీశైలం" లాంచీ ప్రయాణం కోసం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసింది. నాగార్జునసాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు.. ఒకవైపు వెళ్లేవారికి పెద్దలకు 2,000 రూపాయలు.. పిల్లలకు 1,600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.శ్రీశైలం వరకూ....అలాగే సాగర్ నుంచి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3,250 రూపాయలు, పిల్లలకు 2,600 రూపాయలుగా టికెట్లను కేటాయించారు. లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యం లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని పర్యాటక రంగ సంస్థ అధికారులు తెలిపారు. కృష్ణా నదిలో ప్రయాణం ఆహ్లాదకరంగా సాగుతుందని తెలిపారు. ఆసక్తి గల ఉన్న వారు ముందుగా పర్యాటక రంగ సంస్థ వెబ్ సైట్ ద్వారా కానీ, నేరుగా అక్కడకు వచ్చి బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**పెద్దవూర నవంబర్ 29 ప్రభాత వార్త**

ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి తప్పులు దొరలకుండా పక్షపాతరహితంగా నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు ఎంపీడీవో ఉమాదేవి పలు సూచనలు చేశారు. శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబందించిన ఫ్రిసైడింగ్ అధికారు లకు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తదుపరి మాస్టర్ ట్రైనర్ లో ఈ పాపిరెడ్డి, దేవేందర్ అధికారులకు శిక్షణ కార్యక్రమం కొనసాగింపులో భాగంగా ఎన్నికలకు ముందు రోజు డిఆర్సిలో తమ ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేసుకొని ఆరోజు కేటాయించిన వాహనాలలో తమ యొక్క పోలింగ్ బూతులకి చేరుకోవాలని తెలిపారు తెలిపారు. తదుపరి పోలింగ్ రోజు ఉదయం 6 గంటలకు పోలింగ్ బాక్స్ లని సిద్ధం చేసుకుని సీల్ వేసి ఏజెంత సమక్షంలో పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు. పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగుతుందని ఎన్నికల ప్రక్రియ జరిగినప్పుడు అవసరమైన ఫామ్స్ నింపాలని తెలిపారు ఛాలెంజ్ ఓట్లు, టెండర్ ఓట్లు రాకుండా చూడాలని ప్రతి ఒక్క ఓటర్కి



పోలింగ్ స్లిప్పుతో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డుని తనిఖీ చేయాలని కోరారు. ఒంటి గంట సమయంలో క్యూ లైన్ లో ఉన్నటువంటి వాళ్ళందరికీ కూడా టోకెన్ లు ఇచ్చి ఓటింగ్ ను పూర్తి చేయాలనీ తెలిపారు. అదే రోజు 2 గంటలకు స్టేజి టూ ఆఫీసర్ క్నౌ టింగ్ నిర్వహించును ఎన్నికల్లో ముఖ్య ముగా పీ వో డిక్లరేషిన్, పీవో డైరీ. బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్ అకౌంట్, సందర్వష నపత్రం వంటివి పూరించవలయునని తెలిపారు. అలాగే ఎన్నికల పార్మ్స్ ను సీల్డ్ కవర్లు, సీల్డ్ వేయని కవర్స్ ను ఎలా పూరించాలని తెలిపారు. ఎంపీవో విజయకుమార్, పంకజరెడ్డి పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి.

**త్రిపురారం,నవంబర్ 29. ప్రభాతవార్త:.**



గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణ లో భాగంగా వచ్చే నెల 14న రెండవ విడత నిర్వహించనున్న ఎన్నికలకు ఈనెల 30 నుండి వచ్చే నెల రెండు వరకు స్వీకరించే నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహశీ ల్దార్ గాజుల ప్రమీల లు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీల నామినేషన్ల స్వీకరణ కొరకు ఏర్పాటు చేసిన 9 క్ల స్టర్ల( గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలలో ) పరిధిలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయా కేంద్రాలలో హెల్ప్ డె స్కు లు ఏర్పాటు చేసి ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల కమిషన్ నిర్దేశాల మేరకు నిర్ణి త సమయంలోగా నామినేషన్లు న ీ ్వ క ్ రి ం చ ా ల న ా ్న ం ్ ు . మండలంలోని 32 గ్రామప ంచాయతీలలో వచ్చేనెల 14 నిర్వహించనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రిసైడింగ్,సహాయ ప్రిసై డింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొని అధికారులు, సిబ్బంది పోలింగ్ నిర్వహన సమయంలోగా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. శిక్షకులు మధుమోహన్, సతీష్ లు పోలింగ్ నిర్వహణపై అవగాహన కల్పించిపలు సూచనలు చేశారు. అనంతరం నామినేషన్ల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామావత్ రవి నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఎంపీవో సుధీర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దీక్ష దివస్.

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త నవంబర్ 29**

దీక్షా దివస్ ను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ లోని పైలాన్ కాలనీ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు పలువురు మాట్లాడుతూ కెసిఆర్ నవంబర్ 29. 2009 సంవత్సరంలో దీక్ష చేపట్టిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా లక్షలాదిమంది రోడ్లమీద కొచ్చి పోరాడి నందుకు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని నాయకులు పేర్కొన్నారు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదన్నారు కేసీఆర్ ఉద్యమంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం మెడను వంచి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని అందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు మాజీ కౌన్సిలర్




హీరేకార్ రమేష్ జి సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్ భాయ్ సయ్యద్ మక్షుద్ భాయ్ మునావత్ లక్ష్మణ్ నాయక్ చంద్రమోళి నాయక్ నకిరేకల్ సైదులు ఎల్ దేశనాయక్ కాంపల్లి రామస్వామి దాసరి హనుమంతు పల్లవోలు శ్రీను మంద శాంత ఎం ఎంకోజి సిరికొండ మధు షేక్ రఫీ షేక్ షరీఫ్ షేక్ నజీర్ షేక్ గని పి శివ నాగులుపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి ఎంపీడీవో హిమబిందు

**నిడమనూరు ప్రభాత వా నవంబర్ 29 :**



గ్రామ పంచాయతీ ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని నిడమనూరు ఎంపీడీవో హిమబిందు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పి ఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులకు, టీచర్లకు ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు( శిక్షణ)నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమర్ధవంతంగా నిర్వహించాలని సమయపాలన పాటించాలని సమన్వయంతో వ్యవహరించాలని, తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఆమె అన్నారు. అనంతరం ఎన్నికల సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి వెంకన్న నాయక్, మురళి, ఏఈ పలుచూరి సాయిప్రసాద్, ఎం పి ఓ లింగయ్య, నూనె సుదర్శన్ రామ్మోహన్ రెడ్డి , సెక్రటరీ లు, మధు, సత్యనారాయణ, సహన, మురళి,నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**హాలియా, ప్రభాతవార్త నవంబర్ 29**



నాగార్జునసాగర్ నియోజకవర్గ జరుగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేటి నుంచి వచ్చే నెల రెండో తారీకు వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా అనుముల మండలంలోని 24 గ్రామపంచాయతీలో నామినేషన్లను స్వీకరించేందుకు మూడు జీ పీ లకు ఒకటి చొప్పున మొత్తం 8 క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అనుముల ఎంపీడీవో సుజాత తెలిపారు. కాగా అనుముల తిరుమలగిరి సాగర్ పెద్దవూర నిడమనూరు త్రిపురారం గుర్రంపోడు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించి పిఓ, సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని అందించారు. కాగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు బ్యాంకులో కొత్త ఎకౌంటు తీయాల్సిన నిబంధన ఉండడంతో బ్యాంకుల్లో అకౌంట్ తీయడానికి పోటీ దారులు పెద్ద ఎత్తున బారులు తీరారు. కార్యక్రమంలో అనుముల ఎంపీడీవో సుజాత త్రిపురారం ఎంపీడీవో కే విజయ కుమారి నిడమనూర్ ఎంపీడీవో హిమబిందు సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

**టీఎస్ సిపిఎస్ ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ గుర్రంపోడు, ప్రభాతవార్త, నవంబర్ 29**

:ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిపిఎస్ విధానాన్ని ( సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ కోరారు.శనివారం శనివారం గుర్రంపోడు మండలం లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.సభ్యత్వం పొందిన ప్రతి ఉద్యోగికి సంవత్సరానికి 3,00,000 (మూడు లక్షల రూపాయల)ప్రమాదబీమా కలగజేస్తున్నట్లు తెలిపారుమొదటి సభ్యత్వాన్ని గుర్రంపోడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేష్ కు అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు మర్యాద శ్రీనివాస రెడ్డి,జిల్లా నాయకులు భద్రారెడ్డి, బషీరుద్దీన్,అజ్మత్ అలీ నాగరాజు,శ్రీనివాస్, సంపత్ లు పి ఆర్ టి యు నాయకులు గౌస్ మొహియుద్దీన్ , మధుసూదన్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు మధుసూదన్, టిపియూఎస్ నాయకులు బోయినపల్లి రమేష్, డి టి ఎఫ్ నాయకులు నాగయ్య,సీనియర్ నాయకులు నాంపల్లి శ్రవణ్ , నిర్మల మేరీ, పుష్పలత, శ్రావణి, ప్రతిభ, జ్యోతి , ఆదిలక్షి ్మ, గాయత్రి,విజయలక్షి ్మ లు పాల్గొన్నారు.

## బెల్లి యాదయ్య రచనల ఆవిష్కరణ

నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29

ప్రముఖ కవి, ఉపన్యాసకులు, తెలుగు అధ్యాపకులు డా బెల్లి యాదయ్య మూడు రచనలను నేడు ఖిసృజన విశ్లేషణ పరిశోధనఖి అనే విభాగాల కింద మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఆవిష్కరణ, సమీక్ష , నిర్వహించనున్నట్లు డా బెల్లి యాదయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రముఖ కవి వాగ్గాయకారులు జయరాజు, డా.సుద్దాల అశోక్ తేజ, ఎంఎల్ఏ వేముల వీరేశం, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఆచార్య కాసిం , డా కృష్ణ కౌండిన్య, డా కోయి కోటేశ్వరరావు, మోనాసు వెంకట్, వేనేపల్లి పాండురంగారావు, చింతల యాదగిరి, ఎంవీ గోన రెడ్డి అతిథులుగా విచ్చేసి ప్రసంగించనున్నారు. అతిథుల ప్రసంగాలు ఆసక్తికరంగా ఉంటాయి. ప్రజాగాయకులు తమ పాటలను వినిపిస్తారు. తొంబైల అనంతరం తెలుగు కవిత్వంలో వచ్చిన ప్రధానమైన వాదాలు,ఉద్యమాల చర్చను ఆస్వాదించవచ్చని, మొత్తంగా స్నాతకోత్తర దశలో విద్యార్థి పరిణతికి అవసరమైన మేథోచేర్పుగా సాహిత్యోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు. భాష ప్రేమికుడు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసంగాలను ఆస్వాదించాలని ఆయన కోరారు.

## విద్యార్థులు పరీక్షలపై శ్రద్ధ పెట్టాలి

తుర్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవా ర్త



విద్యార్థులు పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కష్టపడి చదివి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు .ఈ సందర్భంగా స్కూల్లో మొత్తం విద్యార్థులు ఎంతమంది ఉన్నారని పదోతరగతిలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని రోజు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పదోతరగతిలో విద్యార్థులకు ఎంత మేరకు సిలబస్ పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు.డిసెంబర్ నెలలో సిలబస్ మొత్తం పూర్తి చేయాలని డివిజన్ క్లాసులు మొదలు పెట్టాలని అన్నారు ఈ విద్యా సంవత్సరంలో కూడా 10వ తరగతి వార్షిక ఫలితాల్లో 100 ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు విద్యార్థులు సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కెసిఆర్ దత్తత గ్రామంలో పాఠశాల దుస్థితి



తుర్కపల్లి, నవంబర్ 29 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామంలో పాఠశాల దుస్థితి బాగోలేదని బాలల వర్కర్స్ పరి కర్త కమిషన్ సభ్యురాలు గోగుల సరిత అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్లాబ్ కింద చదువుకునే పరిస్థితి తెచ్చిన గత ప్రభుత్వం నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పాఠశాల భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చూస్తామని అన్నారు.ఇక్కడ చదివే పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## శివన్నగూడెం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా లోడే యాదయ్య నామినేషన్

గట్టుప్పల్ /మర్రిగూడ, ప్రభాతవార్త నవంబర్ 29:



మండలంలోని శివన్నగూడెం గ్రామపంచాయతీ నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా లోడే యాదయ్య శనివారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో, అనుచరులు, నాయకులు భారీ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి తరలివెళ్లి లోడే యాదయ్యకు మద్దతు తెలిపారు.నామినేషన్ దాఖలు చేసేముందు గ్రామంలోని స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డు సభ్యులతో కలిసి ర్యాలీ రూపంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని లోడే యాదయ్య తెలిపారు.లోడే యాదయ్య ఎన్నికల రంగంలో గ్రామం మొత్తం తనతో ఉందని లోడే యాదయ్య అభిప్రాయపడ్డారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీవో శ్రీదేవి



చండూరు, 29నవంబర్,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా చివరి రోజు శనివారం జరిగిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని ఆర్డీవో శ్రీదేవి చండూరు మండలంలోని కస్తాల,బంగారిగడ్డ,ధోని పాముల,గుండ్రపల్లి గ్రామాలలోని నామినేషన్ క్లస్టర్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని అధికారులకు సూచించారు.ఆమె వెంట ఎంపిడివో బి.యాదగిరి ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ మహా గాయత్రి హోమం



కొండమల్లేపల్లి, 29నవంబర్,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండలపరిధిలో పెండ్లిపాకల గ్రామంలోగల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకులు గణేష్శర్మ ఆధ్వర్యంలో మద్దిమడుగు పీఠాధిపతి కేతావత్ జయరాంగురుస్వామి పర్యవేక్షణలో నవగ్రహపూజ,ఆంజనేయస్వామికి అభిషేకం,శ్రీ హనుమాన్ గాయత్రీ హోమం,మహా పడిపూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ,ఎస్టీ కమీషన్ మెంబర్ నేనావత్ రాంబాబునాయక్,బిఆర్ఎస్పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్త్య రమేష్నాయక్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్యాదవ్లు పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఆంజనేయస్వామివారి ఆశిస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు రాయప్రోలు మురళిశర్మ, గురుస్వాములు మహేశ్వరం శివయ్యచారి,బత్తుల పరమేష్,భూతరాజు ఆంజనేయులు, బోయిని కృష్ణయ్య,పాక అనిల్కుమార్,బోయిన శేఖర్,నేతల యాదయ్య,నేతల్ల వెంకట్నర్సు,అధిక సంఖ్యలో హనుమాన్ దీక్ష స్వాములు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## మర్రిగూడ - శివన్నగూడలో కాంగ్రెస్ అభ్యర్థి యాదగిరి నామినేషన్





గట్టుప్పల్/మర్రిగూడ ప్రభాతవార్త

శివన్నగూడ: కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న రాపోలు యాదగిరి శనివారం గ్రామ ప్రజలతో భారీ ర్యాలీగా బయలుదేరి ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద సర్పంచ్ నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్కు ముందుగా గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా తన ప్యానల్ వార్డు మెంబర్లతో కలిసి గ్రామ ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా కొందరు స్థానిక నాయకులు రాపోలు యాదగిరికి శాలువాతో ఘన సన్మానం చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరి రెడ్డి, రంగారెడ్డి, ముడిగా నరసింహ, మూరె నరసింహ, ఇరగదిండ్ల సత్తయ్య, ప్యానల్ వార్డు సభ్యులు, గ్రామ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుదాబక్షపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి జయలక్ష్మి నామినేషన్

గట్టుప్పల్ /మర్రిగూడ ప్రభాతవార్త



కుదాబక్షపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున పందుల జయలక్ష్మి (పాండు గౌడ్) నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం శివన్నగూడెం ఎన్నికల నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ అభ్యర్థిగా ఆమె తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు మద్దతుగా పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.గ్రామాభివృద్ధి, శుద్ధి నీరు, రహదారుల మెరుగుదల, మహిళా సంక్షేమ కార్యక్రమాల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెడతానని జయలక్ష్మి తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తే కుదాబక్షపల్లిని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

## నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించండి

గట్టుప్పల్ /మర్రిగూడ, ప్రభాతవార్త నవంబర్ 29



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి లోపాలు లేకుండా సజావుగా నిర్వహించాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవి అధికారులు సూచించారు.శనివారం నామినేషన్ల స్వీకరణ చివరి రోజు సందర్భంగా ఎరగండ్లపల్లి, మర్రిగూడ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల బరిలో నిలిచిన అభ్యర్థులు సమర్పించిన నామినేషన్లను పూర్తిగా, జాగ్రత్తగా పరిశీలించాలని, ఏవైనా తప్పులు, లోపాలు లేకుండా ధృవపత్రాలను పరిశీలించిన అనంతరం అవసరమైన సవరణలు చేసి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.నామినేషన్ల పనితీరులో పారదర్శకత అత్యంత ముఖ్యం అని, ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆమె అధికారులు కోరారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో మున్నయ్య, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీడీవో రవికుమార్, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ నాయక్, విట్టల్ నాయక్, మాలతి పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకురాలు

కట్టంగూర్, నవంబర్ 29, ప్రభాతవార్త,
కట్టంగూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు కొర్ర లక్ష్మి పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న తీరుతెన్నులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల మేరకు ఎలాంటి అభ్యంత రాలు వ్యక్తం కాకుండా పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియను నిర్వ హించాలని సూచించారు. స్థానిక కేంద్రంలో నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో యారాల అశోక్



రెడ్డి, డిపిఓ కొండా వెంకయ్య, మండల ప్రత్యేక అధికారి సతీష్ రెడ్డి, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, తాసిల్దార్ పుష్పలత, ఎంపీఓ స్వరూపారాణి, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, పంచాయతీ సిబ్బంది రాధిక, చిత్తలూరు జానకి రాములు, కాపుగంటి శ్రీనివాస్, కానుగు వెంకన్న, ఎరుకల సత్తయ్య, రెడ్డిపల్లి సైదమ్మ, నర్సింగ్ శ్రీనుపాల్గొన్నారు.




## కట్టంగూర్ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన బుచ్చాల నాగలక్ష్మీ వెంకన్న

కట్టంగూర్, నవంబర్ 29, ప్రభాతవార్త,



మండల కేంద్రానికి చెందిన బుచ్చాల నాగలక్ష్మి వెంకన్న గౌడ్ శనివారం మేజర్ గ్రామ పంచాయతీ అయిన కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీగా వచ్చి గ్రామ పంచాయతీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కౌంటర్లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహ గౌడ్, మర్రి రాజరత్నం, కొంపెల్లి యాదయ్యగౌడ్, గోశిక అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు చార్జీలను పెంచవద్దు

పండుగల సంతోషం లేకుండా చేయకండి...

రాష్ట్రీయ శివాజీ సేన



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29** ఏ ఉత్సవమైనా పండగ అయినా హిందువుల పైనే చార్జీలమూత ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు రాష్ట్రీయ శివాజీ సేన వ్యవస్థాపక యక్షుడు తాడోజు శ్రీనివాస చారి, హిందూ సంఘాల జేఏసీ సమన్వయకర్త రఘువీర్ ప్రవీణ్ దుబే.హిందువుల పండుగలు వివిధ దేవాలయ ఉత్సవాలు వచ్చిన ప్రతి సారి బస్సు చార్జీలు అడ్డగోలుగా పెంచి హిందువులను ఇబ్బందులు పెడుతూ .. పండుగ సంతోషం లేకుండా చేస్తున్నారని..మైనార్టీల యాత్రలకు ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తూ..మా హిందువుల పండుగల వేళ ఈ ఛార్జీల భారం మోపడమేంటి .. అని ప్రభుత్వాలను ప్రశ్నించారు .రానున్న సంక్రాంతి పండుగకు ఎట్టి పరిస్థితిలో బస్సు చార్జీలు పెంచ వద్దని రాష్ట్రీయ శివాజీ సేన మరియు హిందూ రాష్ట్ర సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేసి విషయాన్ని వివరించారు .ఈ కార్యక్రమంలో పగడాల వేణుగోపాల్ ,శశి తదితరులు పాల్గొన్నారు .

## న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 29



నకిరేకల్ న్యూ విజన్ ప్రిన్సిపాల్ బి . అశోక్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన 2025 26 హిందీ తెలుగు ప్రతిభా పరీక్షలలో తమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బెల్లి వర్షిని తెలుగు పరీక్ష విభాగంలో నల్గొండ జిల్లా ఒకటవ ర్యాంకు మరియు ఆరవ తరగతి విద్యార్థిని శ్రీయ కుమారి హిందీ విభాగంలో జిల్లాలో రెండవ ర్యాంకు సాధించారని ప్రిన్సిపాల్ తెలియజేశారు అలాగే అనేక మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు సాధించారు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు డిసెంబర్ 14వ తేదీన జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరగబోయే అవార్డుల ప్రధాన ఉత్సవానికి తల్లిదండ్రులతోపాటు హాజరుకానున్నారని పోటీ పరీక్షలు ఇంచార్జి కే రంజిత్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు బహుమతులు జ్ఞాపకాలు ప్రశంస పత్రాలు అందజేయనున్నారు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను యాజమాన్యం ఘనంగా సత్కరించడం జరిగింది. తమ పాఠశాలలో జరిగే భాషా నైపుణ్య పరీక్షల వల్లే ఇది సాధ్యమైందని పాఠశాల యాజమాన్యం తెలియజేశారు అభినందించారు

## మహాత్మా గాంధీ యూనివర్సిటీలో దీక్షా దివస్ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.దీక్షా దివస్ సందర్భంగా నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా ఉద్యమ కెరటం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ హాజరై, కార్యక్రమాన్ని ఉద్దేశించి, ప్రసంగించి, కేసీఆర్ పోరాటం, తెలంగాణ ఉద్యమ నాటి జ్ఞాపకాలను విద్యార్థులకు చెప్పి, భవిష్యత్తులో ఈ కాంగ్రెస్ పార్టీ గద్దెను దించి, మళ్ళీ తెలంగాణ జాతిపిత కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేసుకునే వరకు పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున్, ఎం. జి యూనివర్సిటీ బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు వాడపల్లి నవీన్, ఆస్ట్రేలియా యూత్ ప్రెసిడెంట్ వినయ్ సన్నీ, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు గాదె శివ, రంజిత్, పోలగోని శివ, సుధీర్, శేఖర్, అవినాష్ ఇమ్రాన్, వివేక్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నామినేషన్ల ప్రక్రి నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మార్వో

నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గత మూడు రోజులుగా కొన సాగుతున్న నామినేషన్ల ప్రక్రియను శాంతియుతంగా పారదర్శకంగా జరి పేందుకు అన్ని ఏర్పాట్లు చేసినామని నార్కెట్పల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం నామినేషన్ల స్వీకరణకు చివరి రోజు సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో కూడా పోలీసులు మరియు అధికారుల సహకారంతో శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టామని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, ఇదేవిధంగా ఎన్నికలు పూర్తయ్యేంతవరకు ప్రజలు, అధికారులు సమన్వయంగా సహకరించాలని కోరారు. మండలంలోని నార్కెట్పల్లి, ఎల్లారెడ్డిగూడెం అక్కెనపల్లి అమ్మనబోలు తదితర గ్రామాలను ఆయన సందర్శించి అధికారులకు తగు సూచనలు అందజేశారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన డి.ఎస్.పి

నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29



స్థానిక ఎన్నికలు సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ ప్రకీయ చివరి రోజు సందర్భంగా శనివారం నార్కట్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అభ్యర్థుల నామినేషన్ విధి విధానాలను పరిశీలించారు నల్లగొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి, నార్కట్ పల్లి ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్. మొత్తం 29 గ్రామపంచాయతీలలో కూడా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో సంతోష్ కుమార్, భాశెట్టి శ్రీనివాస్,మంద చంటి, గోపాలయాపల్లి కాంగ్రెస్ నాయకుడు మచ్చ ముత్యాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ముక్కాముల శ్యామలశేఖర్

**కట్టంగూర్, నవంబర్ 29, ప్రభాతవార్త,** మండల కేంద్రమైన కట్టంగూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కు మండల కేంద్రానికి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కాముల శేఖర్ సతీమణి ముక్కాముల శ్యామలశేఖర్ శనివారం తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.



అంతకుముందుకు ఎన్నికల నామినేషన్ కేంద్రానికి ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కాముల శేఖర్, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, బొడ్డుపల్లి జానకమ్మ, మేడి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

## అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. నవంబర్ 29** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల విషయమై శనివారం ఆమె విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు .జిల్లాలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను తక్షణమే ఎంఈఓ లు హెడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని, హెడ్మాస్టర్లు తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి స్కాలర్షిప్ ల విషయాన్ని తెలియజేసి స్కాలర్షిప్ పొందేందుకు అవసరమైన ఆధార్ ,బ్యాంకు ఖాతా, కులము, ఆదాయ ధ్రువపత్రాలు వంటివి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కాలర్షిప్ ల మంజూరు విషయంలో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని, అదేవిధంగా కులము, ఆదాయ ధ్రువపత్రాల జారీ విషయంలో తహసిల్దార్ తో మాట్లాడిన తర్వాత సమస్య ఉంటే నేరుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కు తెలియజేయాలన్నారు. ఎంఈవోలు ఒక చెక్ లిస్టు ను తయారు చేసుకొని చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ధ్రువపత్రాలు, ఫోటోతో సహా ఆన్లైన్ చేయాలని, స్కాలర్షిప్ లు పొందడం విద్యార్థుల హక్కు అని అన్నారు.స్కాలర్షిప్ ల విషయమై మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే హెడ్మాస్టర్లతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. వారం రోజుల్లో ఉపకార వేతనాల దరఖాస్తుల అప్లోడింగ్ లో



పురోగతి కనిపించాలని ఆమె ఎంఈఓ లను ఆదేశించారు. స్కాలర్షిప్ ల పై ప్రతిరోజు తనకు నివేదిక సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతిని ఆదేశించారు. ఎంఈఓ లు స్కాలర్షిప్ ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశించారు. ఎంఈఓల సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఎంఈఓ లకు సోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, ఎల్ డి ఎం శ్రామిక్, తదితరులు హాజరయ్యారు.

# నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తిప్పర్తి నవంబర్ 29 ప్రభాతవార్త





అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో బ్యాంకు ఖాతా, కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించని పక్షంలో నామినేషన్ల పరిశీలన సమయం వరకు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె తిప్పర్తి మండలంలో తిప్పర్తి ,మామిడాల, పజ్జూరు గ్రామ పంచాయ తీలలో మొదటి విడత నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, అభ్యర్థులకు సమస్యలు ఎదురైతే హెల్ప్ డెస్క్ ద్వారా సూచిస్తున్న వివరాలు, తదితరాలను అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఒక అభ్యర్థి ఎన్ని సెట్లు నామినేషన్ వేస్తున్నారో వాటిని భద్రపరచాలని, అభ్యర్థులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలన్నారు.వచ్చిన నామినేషన్లన్నిటిని టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులు నామినేషన్ సమయంలో కుల ధ్రువీకరణపత్రాలు సమర్పించ లేకపోతే డిక్లరేషన్ ఫామ్ లో గెజిటెడ్ సంతకంతో సమర్పించి, కరెంట్ అకౌంట్ లేనట్లైతే పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ఇచ్చి నామినేషన్ల పరిశీలన లోపు ధ్రువీకరణ, బ్యాంక్ అకౌంట్ పత్రాలును అందజేయాలని చెప్పారు. మొదటి విడత నామినేషన్ల సమర్పణకు శనివారం చివరి రోజైనందున ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి మాత్రమే అనుమతి ఇచ్చి నామినేషన్లు తీసుకోవాలని చెప్పారు. ఐదు గంటల తర్వాత అందరూ 100 మీటర్ల దూరంలో ఉండే విధంగా పోలీసులు గ్రామపంచాయతీ ముందు భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘర్షణలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణ వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సన్మానించిన పూర్వ విద్యార్థులు

నల్గొండ టౌన్ నవంబర్ 29, ప్రభాత వార్త:

నల్గొండ పట్టణంలో అత్యంత ప్రాముఖ్యత చెందిన బొట్టుగూడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టడం పట్ల బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యార్థులు నేడు రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలసి ఘనంగా సన్మానించారు. దాదాపు ఏడు దశాబ్దాల చరిత్ర గలిగి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, ఎందరో ప్రముఖ ఉపాధ్యాయులు బోధించిన బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్నేళ్ళుగా ప్రయివేటు భవనంలో కొనసాగుతోంది. ఈ పాఠశాలకు శాశ్వత భవనం కావాలని మంత్రికి పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేయగా ప్రకాశం బజార్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో రూ. 8 కోట్ల వ్యయంతో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్య, ఇంగ్లీష్ ఉర్దూ మీడియం బోధనకు ప్రాధాన్యత ఇస్తూ నిర్మాణం చేపట్టారు. ఇందుకు కృతజ్ఞతగా,



బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యార్థులైన నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు ప్రసిడెంట్ హఫీజ్ ఖాన్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ ఎన్. రఘు ప్రసాద్,అడిషనల్ ఎస్.పి. పూర్ణ చందర్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ, అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హాలీం, గొట్టిపర్తి వేణుగోపాల్, ఏ. విశ్వేశ్వర్ రావు తదితరులు మంత్రి వెంకట రెడ్డిని కలసి ఘనం గా సన్మానించారు. నూతనంగా నిర్మిస్తున్న బొట్టుగూడ పాఠశాల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద దీన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి కోమటి రెడ్డి వెల్లడించారు.

# పల్లె పహాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సంగిశెట్టి రాణమ్మ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29** మండలంలోని పల్లె పహాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, బి.ఆర్.ఎస్ సూచించిన అభ్యర్థి సంగిశెట్టి రాణమ్మ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రాణమ్మ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి ని కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. పల్లె పహాడ్ గ్రామ అభివృద్ధికి ప్రజలు అందరూ తన గెలుపు కొరకు పని చేయాలని విజ్ఞప్తి చేశారు.గెలిచిన అనంతరం గ్రామ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని అన్నారు.



నల్లగొండ వార్త

# ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రభాతవార్త. నవంబర్ 29** గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు .

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ రూరల్ నవంబర్ 29, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికలలో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండ మండలంలోని దండెంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా అన్ని చర్యలు తీసు కోవడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ దాఖలు చేసుకునే విధంగా అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ఏ ఫారం తప్పు లేకుండా పూర్తి చేయాలన్నారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణకు శనివారం చివరి గడువు అయినందున 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికి అనుమతి ఇవ్వాలన్నారు. ఐదు గంటల తర్వాత ఎలాంటి నామినేషన్లను అనుమతించవద్దని, నామినేషన్ల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎంపీడీవో యాకూబ్ నాయక్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# కోమటిరెడ్డి సోదరులు, ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడతా



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 29** దాదాపు మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థి నాయకుని స్థాయి నుండి జిల్లా నాయకుని స్థాయి వరకు ఎదిగిన మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన నేతకాని కృష్ణయ్య శనివారం చెరువుగట్టు గ్రామపంచాయతీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అభిమాన నాయకులు కోమటిరెడ్డి సోదరులు, నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంలో ఆశీస్సులతో చెరువుగట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుస్తానని పూర్తి నమ్మకం ఉందని, వారి మార్గదర్శకత్వంలో గ్రామ పంచాయతీ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# 700 సర్వే నెంబర్ల భూమిని లేఅవుట్ చేసి పేదలకు ఇవ్వాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: భువనగిరి పట్టణంలో ఉన్న 700 సర్వే నెంబర్లలోని 20 ఎకరాల సీలింగ్ భూమిని ఇళ్లులేని పేదలకు పంపిణీ చేయాలన్న డిమాండ్‌తో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ హాజరై పోరాటాన్ని ఉద్ధృతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ2005 లో ఈ భూమికి సంబంధించిన పట్టా సర్టిఫికెట్లు 107 మంది లబ్ధిదారులకు ఇవ్వబడినప్పటికీ, నేటికీ వారికి అసలు భూమి కేటాయింపులు జరగలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల క్రితం లబ్ధిదారులతో పాటు ఇళ్లులేని నిరుపేదలు కలిసి భూమిపై గుడిసెలు వేసి తమ హక్కును సాధించేందుకు ప్రయత్నించగా, ఆ సమయంలో ఆర్డీవో చర్చలకు పిలిపించి ఒక నెలలో భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. సిపిఎం పోరాటం ఫలితంగా భూమిని సర్వే చేసి హద్దురాళ్లు అమర్చినప్పటికీ, ఇప్పటికీ లేఅవుట్ చేయకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తక్షణమే లేఅవుట్ చేసి, ఇప్పటికే పట్టాలు ఉన్న 107 మందితో పాటు అర్హులైన పేదలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా గృహనిర్మాణం కూడా చేపట్టాలని డీఏఓ రాధకు వినతిపత్రం అందజేశారు. లేఅవుట్ చేయని పక్షంలో అర్హులైన వారందరితో కలిసి ప్రజలే లేఅవుట్ వేసి అక్కడే గుడిసెలు వేస్తామని ఆమె హెచ్చరించారు. పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూభూమి సర్వే అయ్యి నెలరోజులు గడుస్తున్నా, లేఅవుట్ పనిలో అలసత్వం చూపడం బాధాకరమన్నారు. భువనగిరిలో ఇళ్లులేని నిరుపేదల సంఖ్య అధికంగా ఉండగా, వారికి వెంటనే భూమి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, దండు గిరి, కొత్త లక్ష్మయ్య, గుడిసె వాసుల పోరాట సంఘం నాయకులు పిట్టల శేఖర్, దొడ్డి శంకర్, ఇక్కుర్తి కళావతి, కన్నబోయిన అరుణ, నార కళమ్మ, దేశపాక సుజాత, కన్నబోయిన కృష్ణవేణి, రంగాపురం స్రవంతి, సుజాత, ఎస్ కె. బేగం, దస్తగిరి ఖాన్, నల్లవెల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ ప్రకియ పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.

**బొమ్మలరామారం నవంబర్ 29 ప్రభాతవార్త**

: స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా మొదటి విడత ఎలక్షన్లలో నామినేషన్ ప్రక్రియను శనివారం మండలంలోని మర్యాల గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న నామినేషన్ ప్రక్రియను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ నామినేషన్ లో భాగంగా ఇప్పటి వరకు ఎన్ని వచ్చాయని, ఈరోజు మొదటివిడత నామినేషన్ లాస్ట్ రోజు ఉందని, కాబట్టి సాయంత్ర 5 గంటల వరకు నామినేషన్ వేయడానికి వచ్చిన వారందని నామినేషన్ వేయించాలన్నారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు, హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అభ్యర్థులకు ఏమైనా సమస్యలు




వస్తే వెంటనే వారికి వివరిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ఫారం కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. గ్రాపంచాయతీ ముందు బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు పెంచాలి



**బొమ్మలరామారం నవంబర్ 29 ప్రభాతవార్త:**

మండలం లోని మర్యాల గ్రామంలో ఉన్న పల్లె దవాఖానని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. తనిఖీ లో బాగంగా విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి శ్రావణి కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ పల్లె దవాఖానలో సిబ్బంది రెగ్యులర్ గా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీసి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి శ్రావణి కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి వివిధ రకాల సమస్యలు పై ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని ఏ. ఎన్.ఎం లను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పల్లె దవాఖానలో ఎంత మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని అడిగి రెగ్యులర్ గా చెకప్ కు వస్తున్నారా లేదా చూసుకోవాలని ఆశ వర్క్ లకు తెలిపారు. ఈ నెలలో ఏమైనా డెలివరీలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం మర్యాల గ్రామంలో పశు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మొత్తం ఎంత మంది సిబ్బంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. రోజు ఆసుపత్రికి పశువులను తీసుకొని ఎంత మంది వస్తున్నారని ఆరా తీశారు. టీకాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు, ప్రతి మూగ జీవాలకు గ్రామ గ్రామాన తెలుసుకున్నారుసమయానికి టీకాలు వేయాలన్నారు. అనంతరం మర్యాల గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఐకెపి సిబ్బందితో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం ఎంత ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజుల్లో కొనుగోలు పూర్తి అవుతుందని అడిగి తెలుసుకోని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కేంద్రానికి సరిపోను లారీలు వస్తున్నాయా అని అడిగారు. కేంద్రంలో సరిపోను గన్ని బ్యాగ్ లు ఉన్నాయా అని అడిగి లారీలలో లోడ్ చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**వలిగొండ నవంబర్ 29**

రెండో విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. శనివారం ఎన్నికల సామాగ్రిని పరిశీలన అధికారి డి ఆర్ డి ఓ నాగిరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాలకు సామాగ్రిని పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఎలాంటి ఒత్తుళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎస్సై యుగంధర్ గౌడ్, ఎంపీ ఓ సయ్యద్ అర్జున్ భాను సూపరిండెంట్ ఎండి నిరంజన్, సీనియర్ సహాయకుడు రాధా కుమార్, జూనియర్ సహాయకుడు ఎండి సమీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీక్ష దివాస్ వేడుకలను నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**రామన్నపేట, నవంబర్ 29 ప్రభాతవార్త**

దీక్ష దివాస్ కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచుడో ఇలాంటి నినాదంతో కెసిఆర్ తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమం ప్రజల మధ్యలో ఉందని మల్లేశం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నబోయిన బలరాం, బత్తుల రమేష్ ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బాలగోని నరసింహా మిర్యాల మల్లేష్ బొడ్డు అలయ్య, దండుగుల సమ్మయ్య చాలా అమరేందర్ రెడ్డి, గోదాసు ప్రవీణ్ బొలుగుల కృష్ణ మంగళ యాదయ్య నల్ల సైదులు బాసాని రాజు, గట్టు శేఖర్, పెద్దగోని రాజు వంగాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**గుండాల, నవంబర్ 29 ప్రభాతవార్త:**

మండల భాజపా అధ్యక్షులు పింగళి విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం జరిగింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తమ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకులు కామటి కృష్ణ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతి స్థానంలో భాజపా అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధించాలని సూచించారు. బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య మాట్లాడుతూఅవకాశం వచ్చిన ప్రతీ ఎన్నికను పార్టీ ఖాతాలో వేసుకోవడానికి కార్యకర్తలంతా అహర్నిశలు శ్రమించాలని, అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూస్వదేశీ వస్తువుల వినియోగం పెరిగితే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నా రు. ఒక్క ఇంటి స్థాయి నుంచి స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని అలవాటు చేసుకుంటే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈసమావేశంలోమండల జనరల్ సెక్రటరీతోటకూరిశ్రీకాంత్, ఉపాధ్యక్షులువెంపటిసురేష్, బుక్కచంద్రశేఖర్, మేకిన్ ఇండియా మండల కన్వీనర్ జక్కుల రామచంద్ర యాదవ్, కార్యదర్శి పంజాల బాలరాజు, బీజేవైఎం జిల్లా ప్రతినిధి మచ్చ వివేక్ రెడ్డి, సీనియర్ నాయకులు యామగాని బాలయ్య, కాలి శీను, కొతారి రుద్రయ్య, నరేష్, గార్లపాటి రంగారెడ్డి, కంచెర్ల నవీన్ రెడ్డి, గంగాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి రద్దు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: గ్రామ పంచాయతీ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17 వరకు గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో కొనసాగనున్నందున, ఆ తేదీ వరకు ప్రజావాణి నిర్వహించబడదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు ఫిర్యాదులు లేదా వినతిపత్రాలు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావడం మానుకోవాలని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి పునఃప్రారంభం అవుతుందని ఆయన సూచించారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**మిర్యాలగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త**

జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తున్నారని, ప్రజల సంక్షేమ కోసం ఎర్రజెండా పనిచేస్తుందన్నారు. నిరంతరం అందుబాటులో ఉండే నాయకులను గేలిపించాలని,డబ్బు, మద్యానికి ప్రలోభానికి గురై ఓట్లను అమ్ముకోవద్దన్నారు. పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు. వేలం పాటలో సర్పంచుల పదవులు పొందాలని చూస్తున్నారని అలా చేస్తే గ్రామాల అభివృద్ధి



కుంటూపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాదూరి శశిధర్ రెడ్డి, రవి నాయక్, పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, కే రమేష్, చౌగాని వెంకన్న, పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి, నంద్యాల వేణుధర్రెడ్డి సుకన్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు

## ఎనమిది క్లస్టర్లలో నామినేషన్ల స్వీకరణ

**మాడుగులపల్లి, నవంబర్ 29ప్రభాత వార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలు 2025, నిర్వహణ, నియమావళి , ప్రకారం ఎన్నికలు 3 విడతలలో జరగ నుండగా,రెండవ విడతలో భాగంగా,మండలంలోని ఎనమిది క్లస్టర్ లలో, 28 గ్రామ పంచాయితీ లకు గాను,ఈ నెల 30.2025 నుంచి,డిసెంబర్ 02.2025 వరకు,ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం 5. గంటల వరకు ఆయా, క్లస్టర్ కేంద్రాలలో, సర్పంచ్,వార్డ్ మెంబర్లకు సంబంధించిన నామినేషన్ పత్రాలు స్వీకరించనున్నట్లు ఎంపిడిఓ వంశీదర్ తెలిపారు. క్లస్టర్ 1 లో ఆగమోత్కూర్, బొమ్మకల్, భీమనపల్లి, కల్వలపాలెం.క్లస్టర్ 2 తోపుచర్ల లో,తోపుచర్ల, గంద్రవాణిగూడెం, సీత్య తండా, ఇసుకబావి గూడెం క్లస్టర్ 3 పాముల పహాడ్ పాములపహాడ్, చిరుమర్తి, పో రెడ్డి గూడెం క్లస్టర్ 4 లో,ఇందుగల, కుక్కడం, గుర్రప్పగూడెం 5 క్లస్టర్ లో, మాడుగుల పల్లి,



చెరువుపల్లి, దాచారం, కొత్తగూడెం 6 వ క్లస్టర్ లో, గజాలాపురం, పూసలపాడు, ఆభంగాపురం,7 క్లస్టర్ లో, ధర్మాపురం, గోపాలపురం, కన్నెకల్, కేశవాపురం8 క్లస్టర్ లో, గారకుంటపాలెం, నారాయణపురం, మాచినపల్లి గ్రామాలకు, నామినేషన్ల ను స్వీకరించడం జరుగ ుతుందని,నామినేషన్ల పరిశీలన తేది డిసెంబర్ 03.2025,చెల్లు బాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితా తేది డిసెంబర్ 03.2025, గాను,అప్పీల్ కు చివరి తేదీ డిసెంబర్ 04.2025,గాను,అప్పీల్ పరిష్కరణకు చివరి డిసెంబర్ 05.2025,గాను,అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 06.2025,

## నేటి నుంచే నామినేషన్ దాఖలు ప్రక్రియ ప్రారంభం

**మిర్యాలగూడ నవంబర్ 29 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 30 (ఆదివారం) నుంచి ప్రారంభం కానున్నది. మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాయతీలు ఉండగా నామినేషన్లు స్వీకరించేందుకు 13 క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలలో స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియామకం చేసి ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. వెంకటాద్రిపాలెం క్లస్టర్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా జి గోపయ్య, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఎండి ఉస్మాన్ అలీ, తుంగపాడు కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా వి. వీరయ్య, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఎస్.చంద్రయ్య యాద్గార్ పల్లి కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా బిక్షపతి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఏ కురువ, ఐలాపురం కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా డి.ధర్మానాయక్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా కె. జయరాజు, గూడూరు కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా పి.వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా కృష్ణ కాంత్, ఆలగడప కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా ఎం మంగళ,అసిస్టెంట్ రిటర్నింగ్



అధికారిగా డి.శ్రీనివాస్, జప్తి వీరప్ప గూడెం కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా జి.స్వామి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఎల్. నెహ్రూ, రాయిని పాలెం కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా ఎస్.నాగరాజు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా బి.సైదులు, ఊట్లపల్లి కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా వడేరాజు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఏ. వీరనారాయణ, తడకమళ్ళ కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా ఈ మధుకర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా డి.శ్రీను, కొత్తగూడెం కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా ఎల్.రంజిత, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా తావూరియా, వాటర్ ట్యాంక్ తండ కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా జి. పరమేశ్వర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా పి.శ్రీనివాస్, శ్రీనివాస్ నగర్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారిగా పి.శ్రీనివాస్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా ఎల్.జగన్ తోపాటు ఇద్దరు రిజర్వు రిటర్నింగ్ అధికారులుగా కే వెంకటేశ్వర్లు, నూని విర్చి, రిజర్వ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా ఇస్లావత్ మంగుతా, ధీరావత్ బాలును నియమించినట్లు సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో శేషగిరిశర్మ తెలిపారు. మాతంగి రమేష్, సూపర్డెంట్ కి కరుణాకర్ రావు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త**

సమాజ భద్రత కోసం నిరంతరం శ్రమించే పోలీసులు తమ ఆరోగ్య సంరక్షణ పాటించాలని అందుకోసం, జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎంవీఆర్ గార్డెన్స్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆ దిశగా అపోలో మెడికవర్ తదితర ఆసుపత్రుల యాజమాన్యం తమకు సహకరించడం పట్ల వారికీ కృతజ్ఞతలు తెలిపిన ఎస్పీ పోలీసులు వారి కుటుంబ సభ్యులందరూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించు కోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్



నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్రాజు, సీఐలు నాగభూషణరావు, జెట్టి సోమ నరసయ్య, పీఎన్ డి ప్రసాద్, కరుణాకర్ రావు, శ్రీనివాస్ నాయక్, సతీష్ రెడ్డి, ఎస్సైలు సైదిరెడ్డి, శ్రీనివాస్ నాయక్, కృష్ణయ్య,కె. నరేష్ , వీర శేఖర్,ప్రసాద్, ఏఎస్ఐలు తోటకూరి మట్టయ్య,శ్రీనివాస్ ప్రభాకర్, రాములు నాయక్,తబిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ లో పలువురు చేరిక

**బీబీనగర్, నవంబర్ 29 ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుల తో పాటు పలువురు నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో పంజాల రమేష్ గౌడ్, భువనగిరి పరమేష్ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్, గాండ్ల రవి, దూసరి మహేష్ గౌడ్, మానేటి కృష్ణ, గోవిందపురం మల్లేష్, భువనగిరి ప్రవీణ్ గౌడ్, భువనగిరి భాను లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ సర్పంచ్, ప్రస్తుత అభ్యర్థి సుర్వి వేణు గౌడ్, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్,నాయకులు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మొలగరం పాండు, బండమీది శ్రీరాం గౌడ్, ఆకుల శేషు హనుమంతరావు, దేశం విజయ్, భాష బోయిన రమేష్, అరిగే వెంకటేష్,జహంగిర్, మాధవులు తదితరులు పాల్గొన్నారు.




## రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

**మాడుగులపల్లి, నవంబర్ 29ప్రభాత వార్త**



స్థానిక, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, సామాజిక మాద్యవ ాలలో, వివాదాస్పద, రెచ్చగొట్టే పోస్టులు పెడితే, బాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,కావున, మండల ప్రజలు, పౌరులు, వివిధ పార్టీల నాయకులు పంచాయితీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించేదుకు, అధికారులకు, పోలీసులకు సహకరించే విదంగా ఉండాలని, ఎస్ ఐ క్రిష్ణయ్య మండల వివిధ పార్టీల నాయకులకు, ప్రజలకు సూచించారు.

## ఐకేపీ నిర్వాహకుల నిరక్ష్యం నిలిచిన కాంటలు

**మాడుగులపల్లి, నవంబర్ 29ప్రభాత వార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రం, ఆగమోత్కూర్ ఐకేపీ సెంటర్ లో, సెంటర్ కూలీలు, కొనుగోలు, కమిటీ సూచనల ప్రకారం 40 కిలోల 700 గ్రాములు మాత్రమే కాంట వేయాల్సి ఉండగా, ఐకేపీ 41 కిలోలు తూకం వేస్తున్నారని, నిర్వాహకుల,నిరక్ష ్యంతో గత పది రోజులుగా లారీలు రాక ధాన్యం కళ్ళల్లోనే మూలుగు తుందని,దీనిపైఅధికారులెవ్వరు స్పందించడం లేదని, రేపు, మాపు అంటూ కాలయాపన జరుగుతుందని, అనుకోని పరిస్థితి లో వర్షం పడితే రైతుల నోట్లో మట్టి కొట్టినవారవుతారని, అధికారులు స్పందించి లారీలుతెప్పించి ధాన్యం కాంటాలు వేసి రైతులకు న్యాయం చేయాలనీ కోరారు.

## రాజకీయంగా కుమ్మరులు ముందుకు రావాలి

**బీబీనగర్, నవంబర్ 29 ప్రభాతవార్త**



:కుమ్మరులు రాజకీయంగా ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి గోపాల్, దరిపల్లి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 34 గ్రామల కుమ్మరుల సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్ని కుమ్మరి సంఘం సభ్యులతో కలిసి బీబీనగర్ మండల కుమ్మరి సంఘం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేవరుప్పల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొలిచేలమే మల్లేష్, కోశాధికారి నెల్లుట్ల చంద్రవాస్, గౌరవ అధ్యక్షులు జిల్కపల్లి బస్వయ్య, ఉపాధ్యక్షులు సిలివేరు కిషన్, కార్యదర్శి నెల్లుట్ల బాలకృష్ణ, ప్రచార కార్యదర్శి రాజశేఖర్, ఉద్యోగ విభాగం జిల్కపల్లి వెంకటేష్, యువత విభాగం దేవరుప్పల పృధ్వీరాజ్, వృత్తిదారుల విభాగం రాజు, రాజకీయ విభాగం కొలిచేలమే శ్యామ్, మీడియా విభాగం నెల్లుట్ల శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు మహేందర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు వివిధ గ్రామాల అధ్యక్షకార్యదర్శులు, కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికల లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు, శనివారం నేరేడుచర్ల లో జరిగినమండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరగాలంటే నీతిగా నిజాయితీగా ప్రజల కోసం పని చేసేఅభ్యర్థులనుగెలిపించాలనికోరారు, రానున్న పంచాయతీ ఎన్నికల్లో మద్యానికి డబ్బుకు లొంగకుండా నీతిగా నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థులని సర్పంచులుగా వార్డు మెంబర్లుగా గెలిపించాలని ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలని కుల మతాలకు అతీతంగా పనిచేసే వారిని గెలిపించాలని కోరారు, నేరేడుచర్ల మండలంలో సిపిఎం పార్టీ బలమైన పార్టీగా ఉండి గతంలో ఎంపీటీసీలుగా సర్పంచులుగా గ్రామాల్లో సిపిఎం అభ్యర్థులు గెలిచి గ్రామ అభివృద్ధికి నిజాయితీగా పనిచేశారని అన్నారు ఈ సమావేశానికి అల్వాల శ్రీధర్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు కట్ట మధు బాబు బుడిగ ధనుంజయ సిరికొండ శ్రీను మచ్చ సోమయ్య బొప్పని రాణమ్మ పాలకూరి రాములమ్మ జానకి రాములు మడుపు దేవయ్య ఆరే వెంకటయ్య సైదులు పాల్గొన్నారు

## పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

**నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు రావలసిన ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని నేరేడుచర్ల మండలం పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి కోరారు, ఆయన శనివారం స్థానిక పెన్షనర్ల భవనంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకల సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యాలిడేషన్ పెన్షన్ రూల్స్ వలన పెన్షనర్లు నష్టపోయే ప్రమాదం ఉందని విచారణ వ్యక్తం చేశారు, అనంతరం ఈనెల జన్మించిన పి ప్రభావతి ,వి ఝాన్సీ లక్ష్మీ లను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పోతుగంటి సత్యనారాయణ, బి బుద్ధారెడ్డి, చావా వీరభద్రరావు, బొడ్డుపల్లి సుందరయ్య, జిలకర రామస్వామి, ఎం వెంకటేశ్వర్లు, ఉప్పల లక్ష్మారెడ్డి, వై లక్ష్మీకాంతమ్మ, పి థెరిస్సా తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీవిష్ణుసహస్ర నామ పారాయణములు

**మేళ్ళచెర్వు నవంబర్ 29 ప్రభాత వా ర్త**



స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రియానగర్ శ్రీకోదండరామ స్వామి ఆలయాలలో శనివారం శ్రీవిష్ణుసహస్ర నామ పారాయణములు అభిషేకములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులుతో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాలు ఎంపికైన మేళ్ళచెరువు విద్యార్థి



**మేళ్ళచెరువు నవంబర్29ప్రభాతవా ర్త**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విధ్యార్థి చినపంగు శృతి రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన సంధర్భముగా శనివారం పాఠశాలలో జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సెలక్షన్ స్థాయి పోటీలలో మన విధ్యార్థి క్రీడాకారిణి శృతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం పట్ల హర్షం వ్యక్తంచేసి శుభాకాంక్షలు తెలిపారు. శృతిని సత్కరించి ఆశీర్వదించి రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండా ఉపేంధ్రరావు, పొనగండ్ల నారపరెడ్డి, సత్యనారాయణప్రసాద్, శ్రీమన్నారాయణ, శాంతి, సునీత, శైలజ, రమాదేవి, శ్రీవాణి, పద్మ, అనసూయ, నర్సింహారావు, మోహన్లాల్, రాజశేఖర్, శ్రీనివాసరావు, రమేశ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

**నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లో శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి గృహంలోకుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప పూజ నిర్వహించి పట్టణంలోని అయ్యప్ప స్వాములు అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు, గురుస్వాములు చిన్న పల్లి శ్రీను, ఐల శీను గురుస్వాములచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు,అయ్యప్ప స్వాములు శివ స్వాములు, ఆంజనేయ స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## స్థానిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 29, ప్రభాత వార్త :**



రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పం చ్ వార్డు సభ్యులుగా సిపిఎం పార్టీ పోటీ చేస్తున్న చోట అభ్యర్థు లను పార్టీ అభ్యర్థులను గెలిపిం చాలని సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు శనివారం ప ట్టణంలోని అమర వీరుల స్మార క భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజల వెన్నంటి ఉంటూ ప్రజా సమస్య ల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థుల గెలుపు ప్రజల గెలుపుగా పేర్కొ న్నారు. ప్రజలకు నిజాయితీగా మరింత సేవ చేసే అవకాశం పార్టీ అభ్యర్థు లకు అందించాలని కోరారు. పేద ప్రజలకు ఇంటి స్థలాలు, పక్కా ఇండ్లు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, బోనస్ చెల్లించాలని అన్నారు. రైతులకు కావలసిన ఎరువులన్నీ సొసైటీల ద్వారా అందుబాటులో ఉంచి విపత్తులు ఏర్పడ్డప్పుడు రైతుల కు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం కోసం ఆర్టిసి బస్సులను అన్ని గ్రామాలకు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే సిపిఎం అభ్యర్థులను గెలి పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోస నబోయిన హుస్సేన్ మండల కమిటీ సభ్యు లు తంగెళ్ల వెంకట చంద్ర పిన్నపు రెడ్డి, వెంకటరెడ్డి చందాల, బిక్షం, షేక్ ఖాసిం సిద్దుల, వెంకటయ్య ఎల్లంశెట్టి వీరస్వామి మడూరి నరసింహచారి తదిత రులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

**పాలకవీడు,నవంబర్,29, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ పాలకవీడు మండల శాఖ శనివారం నాడు స్థానిక మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో మండల పార్టీ అధ్యక్షులు రామావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది రేపు 17 తారీఖున జరిగే సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికల్లో పోటీ చేసే విధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు యన్.రామ్ చందర్ రావు పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ చెల్లా శ్రీలత రెడ్డి ఆదేశానుసారం పాలకవీడు మండలం కేంద్రంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, స్థానాలకు, అభ్యర్థులను, మరియు వార్డు మెంబర్ల సభ్యులకు పోటీ చేసే విధంగా పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు రావడంలో బిజెపి సర్పంచులు కీలక పాత్ర పోషిస్తారు అందుకని కేంద్రం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందే విధంగా కృషి చేస్తారని ఈ సమావేశంలో చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ కాటూరి శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి మంద చిన్నలాజర్, గిరిజన మోర్చా నాయకులు మాలోతు లక్ష్మణ్ నాయక్, దళిత మోర్చా మాజీ మండల అధ్యక్షులు లంజపల్లి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు, సైదులు నాయక్, వడ్త్యా బాబు, తదితరులు పాల్గొన్నారు




## లేబర్ కోడ్ లతో దేశ ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం



**నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాతవార్త**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకూ తీరని నష్టమని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనంజయ నాయుడు ఆరోపించారు, శనివారంనూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ యాజమాన్యాలకు కార్మికులు గులాంగిరి చేసేలా ఈ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్లను అమలు చేస్తున్నదని తెలిపారు. దశాబ్ద కాలంగా కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న29 కార్మికుల హక్కులకు రక్షణ ఉన్న చట్టాలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం మార్చి కార్మికుల హక్కులను హరించిందని విమర్శించారు, హక్కుల సాధన కోసం కార్మికులకు ఉన్న సమ్మె అనే ఆఖరి ఆయుధాన్ని కూడా బీజేపీ ప్రభుత్వం లేకుండా చేసిందని అన్నారు, సమ్మెకు మద్దతు ఇచ్చే ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, రాజకీయపార్టీల నేతలపై కేసులు పెట్టి జైలుకు పంపే అవకాశాన్ని లేబర్ కోడ్లు కల్పించాయన్నారు. సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, బోనస్ వంటి సౌకర్యాల్లో కేంద్రం కోత పెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు, పని గంటలు పెంచడంతోపాటు వారాంతపు సెలవులను కూడా ఈ కోడ్లు హరించాయని అన్నారు. కేరళ రాష్ట్రం మినహా రెండు తెలుగు రాష్ట్రాలు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పని పది గంటలకు పెంచుతూ జీవోలు ఇచ్చారని విమర్శించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, చింతల ఈశ్వరయ్య దోమకొండ మనోజ్ దేవులపల్లి వెంకటాచారి, సైదా నాయక్ పాల్గొన్నారు

## ఏకగ్రీవం చేస్తే గ్రామాభివృద్ధికి 20 లక్షలు ఇస్తా : మామిడి

**నేరేడుచర్ల నవంబర్ 29 ప్రభాతవార్త**

ప్రస్తుతంనిర్వహిస్తున్నగ్రామపంచాయతీ ఎన్నికలలో తనను సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తే గ్రామ అభివృద్ధికి 20 లక్షల రూపాయలు ఇస్తానని మండలంలోని సోమవరం గ్రామంలో గ్రామానికి చెందిన మామిడి సత్యనారాయణ డప్పు చాటింపు వేయించారు, ఈగ్రామానికి చెందిన సత్యనారాయణ ఒకవైపు వాస్తు చూస్తూ మరొకవైపు మిర్యాలగూడలో వ్యాపారం చేస్తున్నారు, సొంత ఊరి పై గల మమకారంతో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సర్పంచ్ ఎన్నికల లో ఆర్థికంగా ఎవరు నష్టపోవద్దని ఏకగ్రీవం చేస్తే ఐదు సంవత్సరాలలో 20 లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధికి ఇస్తానని గ్రామంలో టాంటాం వేయించారు, గ్రామంలో డప్పు చాటింపు పై ఆయన మాట్లాడుతూ గ్రామంలో పుట్టి పెరిగిన నేను గ్రామ పరిస్థితిలన్నిటిని ఇప్పటివరకు దగ్గరుండి పరిశీలించానని, ఇప్పటివరకు అధికారం చేపట్టిన పార్టీలు సర్పంచులు వల్ల అభివృద్ధికి నోచుకోలేదని గ్రామం మీద మమకారంతో నా గ్రామస్తుల మీద ప్రేమతో ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల లొ గ్రామస్తులందరూ సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లయితేఈ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామానికి 20 లక్షల రూపాయలు అభివృద్ధి నిధి కింద నా సొంత డబ్బును డిపాజిట్ చేసి సర్పంచికి ప్రభుత్వం ప్రోత్సహకం గఇచ్చే గౌరవ వేతనాన్ని కూడా గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తూ గతంలో లేని విధంగా గ్రామాన్ని తీర్చిదిద్ది రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలనే ఆశయంతో ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు, గ్రామపంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు సంబంధించినవి కావు కాబట్టిగ్రామపంచాయతీ ఎన్నికలంటే పార్టీలకు సంబంధించినవి పార్టీ గుర్తులు కూడా ఉండనందునమంచి నిర్ణయాలు తీసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడే వ్యక్తులు కు ప్రాధాన్యత ఇవ్వాలనికోరారు,రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామస్తులందరూ ఏకగ్రీవానికి సహకరించాలని గ్రామంలో డప్పు చాటింపు వేయించినట్లు తెలిపారు

# సాంప్రదాయంగా, చండీ సుదర్శన నరసింహ హోమాలు..

### ... నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం.

**రాజాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :**

రాజాపేట లోని మహిమాన్విత, నాలుగు శతాబ్దాల చరిత్ర గల శ్రీ వెంకటేశ్వర స్వామి మఠం దేవాలయం లో శనివారం రెండవ రోజు విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయంలో చండీ హోమం, శ్రీ సుదర్శన నారసింహ హోమాలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ దాస్ వైష్ణవ్, రామేశ్వర్ దాస్ వైష్ణవ్, గౌరవ్ లు పూజా కార్యక్రమంలో పాల్గొనగా కార్యనిర్వాహకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించారు. చండీ హోమం శ్రీ సుదర్శన నారసింహ హోమం లో ఆలయ వంశపారంపర్య అర్చకులు మొహంతో సత్యనారాయణ దాస్ వైష్ణవ్ దంపతులు రామేశ్వర్ దాస్ వైష్ణవ దంపతులు





గౌరవ్ దంపతులు పాల్గొన్నారు. రాజపేట తహసిల్దార్ ఇంద్రకర్ అనిత హోమ పూజలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామార్చనలు చేసిన అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ పూర్వక తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఉదయం ఎదుర్కోలు అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం మహదేవ్ మహా ఆశీర్వచన తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు చెప్పారు. జీర్ణోద్ధరణ అష్ట అష్ట బంధ మహా కుంభాభిషేక కార్యక్రమం ఆలయం మరింత శక్తి పొందెందుకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు చెప్పారు.

# భారీ ఎత్తున అయ్యప్ప స్వాముల గిరి ప్రదక్షిణ

### డిసెంబర్ 1న అయ్యప్ప స్వాముల చే నిర్వహించే యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ విజయవంతం చేయాలి

### యాదగిరిగుట్ట అయ్యప్ప సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ పిలుపు.

**యాదగిరిగుట్ట, నవంబర్ 29,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట దేవస్థానం వారి సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహించే అయ్యప్ప స్వాముల గిరి ప్రదక్షిణ కార్యక్రమం డిసెంబర్ 1వ తేదీ సోమవారం చేపడుతున్న సందర్భంగా. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వామి మాలదారులు యాదగిరిగుట్ట కొండ చుట్టూ గిరి ప్రదక్షణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట అయ్యప్ప స్వామి ట్రస్ట్ సభ్యులు, అధ్యక్షులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాసులు గుప్తా,కోశాధికారి బింగి పాండు,గురుస్వామి ర్యాకల రాజు తదితరులు శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని అయ్యప్ప కొండపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గిరి ప్రదక్షణకు ఒక రోజు ముందుగా వచ్చే స్వాములకు యాదాద్రి దేవస్థానం వారు వసతి తో పాటు గర్భాలయ దర్శనం లడ్డు ప్రసాదం అల్పాహారం కూడా అంద చేస్తున్నారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమంలో సుమారు ఇరవై నుంచి ముప్పై వేల స్వాములు వస్తారని తెలిపారు కొండ చుట్టూ భక్తి గీతాలతో మంగళ వాయిద్యాలతో పల్లకి సేవ ఊరేగిపుంగా తీసుకువస్తామని అన్నారు. అధిక సంఖ్యలో



మాల ద్వారా స్వాములు గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు అదేవిధంగా అయ్యప్ప స్వామి శబరిమలై వెళ్లిన గోమాత ఇక్కడికి రానుందని తెలిపారు. ఆరోజున మరో శబరిమలగా యాదాద్రి మారడం ఉందని అన్నారు,ఈ అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాల నుండి భారీ ఎత్తున అయ్యప్ప స్వాములు భక్తులు విచ్చేసి విజయవంతం చేయాలని వారు కోరారు. గిరిప్రదక్షిణ తర్వాత అయ్యప్ప స్వాములకు ఉచితంగా యాదగిరిగుట్ట దేవస్థానం వారు స్వామివారి గర్భాలయ దర్శనంతో పాటు లడ్డు ప్రసాద్ ని ఉచితంగా అందజేయనున్నారు, ఒకరోజు ముందుగా వచ్చే అయ్యప్ప స్వాములకు వసతి సౌకర్యాన్ని కల్పించి, అదేవిధంగా అల్పాహారాన్ని అందించనున్నట్లు తెలిపారు.స్వాములకు స్వామివారి అంతరాలయ దర్శనం గర్భాలయ దర్శనంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణతో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అయ్యప్ప స్వాములకు ప్రత్యేకంగా పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. గతంలో కూడా ఆయన అయ్యప్ప కొండకు అనేక రకాలుగా సేవలు అందించారని తెలిపారు.డిసెంబర్ 1న జరిగే ఈ గిరి ప్రదర్శన కార్యక్రమాన్ని భక్తులందరూ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాసులు గుప్త , కోశాధికారి బింగి పాండు, గౌరవ సలహాదారులు మురారి శెట్టి నాగేశ్వరరావు , గురుస్వామి రేఖల రాజు , పాల బాలు , కూరపాటి విష్ణుమూర్తి , సార కరుణాకర్, సుక్కల ఉప్పలయ్య , వేముల రవీందర్, సుడుగు రాజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంట్రీ పాయింట్ వద్ద బ్యాగ్గెజ్ స్కానింగ్ మెషిన్ ఏర్పాట్లు.

**యాదగిరిగుట్ట, నవంబర్ 29,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట దేవస్థాన ఈ ఓ వెంకట్రావు ఆలయ భద్రతకు సంబంధించి కొండపైన, కొం డ క్రిం ద భక్తుల ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటు చేయబడుచున్న బ్యాగేజీ స్క్రీనింగ్ మెషిన్ లను ఏర్పాటు చేసే పనులను పరిశీలించారు. సెక్యూ రిటీ సిస్టం పగడ్బందిగా అమలు పరచు విధము గా చర్యలు తీసుకోవలని ఇంజనీరింగ్ అధికా రుకు, ఎస్ పి ఫ్ అధికారులకు పలు సూచనలు జారీ చేసారు.ఈ సందర్భంగా లగ్గెజ్ స్కానర్, మెటల్ డిటెక్టర్ వద్ద భక్తుల రద్దీకి అనుగుణ ముగా, భక్తులను తనిఖీ చేయుటకు వీలుగా క్యూ లైన్స్ ఏర్పాటును మిషనరీ సామర్థంను పరిశీలన చేశారు.అతి త్వరలో అమలు లోకి తెచ్చేవిధముగా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయుటకు ఆదేశించారు.బ్యాటరీ వెహికల్స్ నిర్వహణ తీరును పరిశీలించారు శని,ఆదివారం లు భక్తులు అధికసంఖ్యలో దర్శనార్థమై వచ్చే అవకాశం ఉన్నందున వృద్ధులు, దివ్యాంగ భక్తుల సౌకర్యార్థం, నిరంతరము బ్యాటరీ వెహికల్స్ నడిచే విధముగా ఏర్పాట్లు చేయుటకు ఆలయ



పరిధిలో వివిధ ప్రదేశములలో వీల్‌చైర్లు అందు బా టులో ఉండువిధముగా తగు చర్యలు తీసుకో వాలని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌ని ఆదేశించారు.



## యాదగిరి గుట్ట వార్త

## దీక్ష దివస్ లో రాజపేట నాయకులు




**రాజాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :**

దీక్షా దివస్ కార్యక్రమంలో రాజాపేట నాయకులు పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, రాష్ట్ర సర్పంచుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదనారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, యూత్ జనరల్ సెక్రెటరీ గజ్జల రాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ వరిమడ్ల బాలకృష్ణ, మోత్కుపల్లి బాలకృష్ణ, గంధమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి శ్రీనివాస్ నాయుడు



**రాజాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ కేంద్రాలను శనివారం ఏసీపీ శ్రీనివాస నాయుడు పరిశీలించారు. కేంద్రాల వద్ద ఉన్న పరిస్థితిని గమనించి తగు సూచనలు ఇచ్చారు. నామినేషన్ల ప్రక్రియను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.

## రాజపేటలో త్రిముఖ పోటీ అనివార్యం

**రాజాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :**









రాజపేట మండల కేంద్రంలో త్రిమిక పోటీ అనివార్యం కానుంది. బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొననుంది. మూడు రోజుల నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయిన అనంతరం మూడు పార్టీల నుండి అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. బిజెపి నుండి కోయ మధు, టిఆర్ఎస్ నుండి ఎర్రగోకుల జస్వంత్, , కాంగ్రెస్ నుండి తాళ్లపల్లి ప్రవీణ్ బిక్షపతి లో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో మూడు పార్టీల అభ్యర్థులు ఖరారి అయినట్లు తెలుస్తోంది. ఎస్సీ జనరల్ రిజర్వేషన్ అయిన రాజపేట సర్పంచ్ పదవికి ఎట్టకేలకు మూడు పార్టీల అధిష్ఠానం అభ్యర్థులను ఖరారు చేసి నామినేషన్లను వేయగా, ప్రచారం కోసం నాయకుల సిద్ధమవుతున్నారు. గుర్తులు కేటాయింపు జరిగిన వెంటనే ప్రచారం కొనసాగాల్సి ఉండగా ఇప్పటికే ఓటర్ల దేవుని ప్రసన్నం కోసం మూడు పార్టీలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. గతంలో బీసీ మహిళ సర్పంచ్ రిజర్వేషన్ ఉండగా టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే

## క్రీడలఆటలద్వారా,దివ్యాంగులలోమాన సిక,ఉల్లాసం,మనోధైర్యం కలుగుతుంది.

**సూర్యాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహా రావు అధ్యక్షతన శనివారం నాడు జిల్లాలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు గారు ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల ఆటలు ఆడుతూ స్పోర్ట్స్ ద్వారా దివ్యాంగులలో మానసిక ఉల్లాసం, మనోధైర్యం కలుగుతుందన్నారు , అనంతరం జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు.దివ్యాంగులు క్యారం బోర్డ్, చెస్, పరుగుపందెం,షార్ట్ పుట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 3న జరిగే జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయబడుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకట రమణ, డి.ఈ.వో అశోక్ ,జిల్లా యూత్!! స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,సిడీపీవో , సూపర్ వైజర్స్,కార్యాలయ సిబ్బంది,దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు, నాయకులు , అపూర్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో వేడెక్కిన రాజకీయం

**మోతె నవంబర్ 29 ప్రభాత వార్త.**

.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేస్తున్నారు...ఉత్సాహం చూపుతున్న ఆశావహులుసర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగేందుకు ఉత్సాహం చూపుతున్న ఆశావహులు స్థానిక రాజకీయ నాయకులను తమకు మద్దతు తెలపాలని కోరుతున్నారు. కొంత మంది వినతి పత్రాలను అందజేస్తున్నారు. వారికి ఉన్న సానుకూల అంశాలు, అర్హత, అంగ బలం, వంటి వివరాలను తెలిపి అవకాశం ఇస్తే గెలిచి తీరుతామని దీమా వ్యక్తం చేస్తున్నారు. తమను కాదని వేరే వారికి అవకాశం ఇస్తే స్వతంత్రంగా బరిలోకి దిగుతామని హెచ్చరిస్తున్నారు. నాయకులకు మాత్రం అభ్యర్థుల మద్దతుకు తలనొప్పిగా మారింది. కొంత మంది ఏకగ్రీవం చేస్తే గ్రామాభివృద్ధికి ఆర్థిక చేయూత అందిస్తామని హామీ ఇస్తున్నారు...గ్రామాలపై పోలీసుల నిఘాఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు




చర్యలు చేపట్టారు. సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఏర్పాటు చేశారు...మోతె మండలం లోమోతె మండలంలో 29 గ్రామపంచాయతీలు, 262 వార్డులు ఉన్నాయి. డిసెంబరు 14న రెండో విడత పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆశావహులు తెర పైకి వచ్చి ఇంటింటా తిరుగుతున్నారు. తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.నేటి నుంచి నామినేషన్ పత్రాలను సమర్పించాల్సి ఉంది.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో వేణు మాధవరావు

**నూతనకల్.. నవంబర్ 29 ప్రభాతవార్త.**

.గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాన్ని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవరావు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యర్థులు సమయపాలన,క్యూ పద్ధతిని పాటించి అధికారులకు సహకరించాలని సూచించారు. నామినేషన్ కేంద్రంలో లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, త్రాగునీటిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు సిబ్బంది అందరూ



అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, ఎస్సై నాగరాజు,ఆర్వో లు, జిపిఓ లు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం

**సూర్యాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త:**

జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ నందు పని చేస్తున్న ఎస్ఐ పులి వెంకటేశ్వర్లు, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ జానకిరాములు, డిసిఆర్బి ఏఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ ఇస్మాయిల్ గార్లు ఈరోజు ఉద్యోగవిరమణ పొందినారు. వీరిలో పులి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, ఇస్మాయిల్ స్వచ్ఛంద పదవి విరమణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందుతున్న పోలీసు అధికారులను వారిని కుటుంబ సభ్యుల, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఐపిఎస్ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను ఎస్పి గ అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు.



జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు మాట్లాడుతూ తోటి ఉద్యోగుల, ఉన్నతాధికారుల సహకారంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో విలువైన పోలీస్ సేవలను అందించానని బావోద్యోగానికి గురైయ్యారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ నరసింహా చారి, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏస్ ఐ రామచందర్, కుటుంభం సభ్యులు పాల్గొన్నారు.

## రహదారుల పై మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వవద్దు.

**మిర్యాలగూడ,నవంబర్ 29. ప్రభాసవార్త:.**

వ్యాపార, వాణిజ్య, విద్య, పారిశ్రామికంగా దినదిన అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పట్టణంలోని ప్రధాన రహదారులపై నూతన మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వకూడదని మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి పరిసర ప్రాంతాల నుండి వివిధ పనుల నిమిత్తం వస్తున్న



వేలాదిమందికి ట్రాఫిక్ తో పాటు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పట్టణ ప్రధాన రహదారులపై కాకుండా పట్టణం శివారులో వైన్ షాపులు పెట్టుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.




## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు



**మోతె, నవంబర్ 29 ప్రభాత వార్త**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శనివారం ఎన్నికల అధికారులు పరిశీలించారు. అనంతరం మండల ఎన్నికల అధికారి తిప్పని ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల నియమావళి ప్రకారం రెండో దఫా ఎన్నికల నామినేషన్లు ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ డిసెంబర్ 2వ తేదీ వరకు కొనసాగుతుందని,ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించాలని,నామినేషన్ వేసే అభ్యర్థులు సమయపాలన ,క్యూ పద్ధతి ని పాటించాలని సూచించారు. కేంద్రము వద్ద కరెంటు సౌకర్యం, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఎంపీఓ కృష్ణవంశీ,గ్రామ కార్యదర్శి సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగాఎన్నికల నిర్వహణ చేపట్టాలి

**మిర్యాలగూడ, నవంబర్ 29. ప్రభాత వార్త:.**



ఎన్నిక ప్రవర్తన నియమావాళి ని పకడ్బందీగా అమలు చేసి ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని సహాయ ఎన్నికల అధికారి శేషగిరి శర్మ అన్నారు. శనివారం స్థానిక రైతు వేదికలో వచ్చే నెల 14న నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్యయాదవ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు, నియమావళి పై పూర్తి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేస్తే ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్స్ ల వినియోగం, సీల్ చేయడం తదితరంలపై ప్రత్యక్షంగా బాక్స్ లను ఉపయోగించి శిక్షణ ఇచ్చారు. ఎన్నికల నియమ నిబంధనలపై పోటీ చేసే అభ్యర్థులతో పాటు, పోలింగ్ ఏజెంట్లకు వివరించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ బాలు నాయక్,ఎంపీ ఓ మాతంగి రమేష్, సూపర్డెంట్ పి. కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపు కోవాలి

### డిఎస్పి ప్రసన్నకుమార్

**మద్దిరాల /నవంబర్ 29:ప్రభాత వార్త**

: ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని డి.ఎస్.పి ప్రసన్నకుమార్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి మాట్లాడుతూ ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని



అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరన్న పోలీస్ సిబ్బంది ప్రజలు తదిరులు ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర సాధనకు బీజం పడిన రోజే దీక్షా దివస్ మాజీ మంత్రి,

**భువనగిరి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**

:జిల్లా కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి అధ్యక్షతన దీక్ష దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జిల్లా మాజీ శాసనసభ్యులు హాజరు కాగా ముందుగా భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి, కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 29 నవంబర్ 2009న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం చేపట్టిన దీక్ష దివాస్ సందర్భంగా తెలంగాణ వచ్చుడో, నేను సచ్చుడో అనే నినాదంతో సమర శంఖం పూరించి,తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య బీజం పడిన రోజు అయినందున దీక్ష దివాస్ అని అన్నారు. ఒక బక్క పలుచని వ్యక్తి దీక్ష పూని యావత్ తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఆంధ్ర నాయకుల కుట్రలను తిప్పి కొట్టి ఢిల్లీ కోటలను బద్దలు కొట్టి చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. అందుకే కెసిఆర్ తెలంగాణ జాతిపిత అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, బూడిద బిక్షమయ్య గౌడ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా నాయకులు డాకోరేఖల శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ వార్త



## లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించేలా కృషి చేయాలి

**భువనగిరి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**

:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిధిలోని న్యాయమూర్తులు, ఏసీపీలతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు న్యాయమూర్తి ముక్తిదా, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవి లతలు మాట్లాడుతూ డిసెంబర్ 13న జరగనున్న లోక్ అదాలత్ ను డిసెంబర్ 21న నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో కక్షి దారులకు అవగాహన కల్పించి పూర్తి సహకారం అందజేయాలని కోరారు. కక్షి దారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ పడి కేసులను పరిష్కరించుకొని శాంతియుతంగా జీవనం కొనసాగించాలని కోరారు.



## గుండాల శివారులో వాహనాల తనిఖీలు ముమ్మరం



**గుండాల, నవంబర్ 29 ప్రభాతవాం**

జిల్లాలో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో గుండాల మండలంలోని వరంగల్, నల్లగొండ సరిహద్దు ప్రాంతంలో వాహనాల తనిఖీలను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. గుండాల ఎస్సై తేజం రెడ్డి పర్యవేక్షణలో వాహనాలపై చెకింగ్ ముమ్మరంగా కొనసాగింది.ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, బహుమతులు తరలింపునకు అవకాశం లేకుండా ముందస్తు చర్యల భాగంగా ప్రత్యేక పాయింట్లు ఏర్పాటు చేసి వాహనాలు ఆపి పరిశీలిస్తున్నారు. ప్రయాణీకుల వివరాలు, వాహన పత్రాలను ఖచ్చితంగా పరిశీలిస్తూ అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను గమనించి విచారిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకన్న, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొని వాహనదారులకు చట్టాలు, నిబంధనలు పాటించాలని సూచించారు

## అమరవీరుడు కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**వర్ధంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**భువనగిరి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**

:తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలో డిసెంబర్ 1న నిర్వహించే పోలీస్ కిష్టయ్య సంస్మరణ దిన వర్ధంతి వాల్ పోస్టర్ ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ అరెస్టుతో ఎక్కడ తెలంగాణ రాకుండా పోతుందో అన్న ఆందోళనతో పోలీస్ కిష్టయ్య తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ఆత్మ బలిదానంతో ఉవ్వెత్తున ఉద్యమాన్ని ఎగసిపడేలా చేసిన మహనీయుడని



అన్నారు. డిసెంబర్ 1న గ్రామాలు, మండలాలు,జిల్లా కేంద్రాల్లోని అమరవీరుల స్తూపాల వద్ద పోలీస్ కిష్టయ్య సంస్మరణ దిన వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహాసభ నాయకులు పెంట నరసింహ, ఇట్టే బోయిన గోపాల్, కొలుపుల హరినాథ్, కుక్కదుగు సోమయ్య, సాదు విజయ్, గొరెంకల శివశంకర్, ఎనబోయిన జహంగీర్, ఉడుత భాస్కర్, మాటూరి అశోక్, పిట్టల బాలరాజు, దిడ్డికది భగత్ పాల్గొన్నారు.

## అక్షర దోషాలతో నామినేషన్లు తిరస్కరించడం తగదు

**భువనగిరి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**



:గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఓటర్ కార్డు,ఆధార్ కార్డులలో అక్షర దోషాలు ఉంటే నామినేషన్లు తిరస్కరించొద్దని శనివారం బిజెపి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలనాధికారి జగన్ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర మణికంఠ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు ఓటర్ కార్డు,ఆధార్ కార్డులో చిన్న చిన్న మార్పులు ఉండడం వల్ల వారిని తిరస్కరించడం సరికాదని ఈ విషయంపై అధికారులు ఆలోచించి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి,బీజేవైఎం నాయకులు గజ్జి నరేష్,తోటకూర వెంకటేష్,భువనగిరి సిద్దు గౌడ్, పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సీఈఓ అప్పారావు

**మద్దిరాల /నవంబర్ 29:ప్రభాత వార్త:**

స్థానిక సంస్థల నామినేషన్ కేంద్రాలను సీఈఓ అప్పారావు ఆర్డీవో వేణుమాధవ్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు స్వీకరించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి పోలింగ్ సిబ్బంది నామినేషన్ వేసే సభ్యులు ఉన్నారు

## తాటిపాముల గ్రామ సర్పంచ్ గా నామినేషన్ తీసిన బోయపల్లి కృష్ణయ్య గౌడ్.

**తిరుమలగిరి నవంబర్ 29 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలం తొండ గ్రామ క్లస్టర్ లో తాటిపాముల గ్రామ సర్పంచ్ గా బోయపల్లి కృష్ణయ్య గౌడ్ నామినేషన్ శనివారం నాడు దాఖలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానని ఆయన అన్నారు ప్రజలు నన్ను అధిక మెజారిటీ తో గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. తిరుమలగిరి మండలంలోని తాటిపాములను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు అత్యధిక మెజార్టీతో నన్ను ఆదరించి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు



## నామినేషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**తిరుమలగిరి నవంబర్ 29 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలో తొండ నామినేషన్ల ప్రక్రియను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మరియు సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ శనివారం నాడు సాయంత్రం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని గ్రామపంచాయతీ ఎలక్షన్ నామినేషన్ సెంటర్ ని తనిఖీ చేసి నామినేషన్ స్వీకరణ సంబంధించి తగు సూచనలు చేసినారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి హరి ప్రసాద్, ఎంపీడీవో లాజరు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## రాఘవాపురం గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన ధరావత్ చిరంజీవి నాయక్



**తిరుమలగిరి నవంబర్ 29 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలం జలాల్పురం గ్రామ క్లస్టర్ లో రాఘవాపురం గ్రామ సర్పంచ్ గా ధరావత్ చిరంజీవి నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తూన్న మమ్మలను ప్రజలు అధిక మెజారిటీ తో గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తిరుమలగిరి మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.

## మద్యం పట్టివేత

**మద్దిరాల /నవంబర్ 29:ప్రభాత వార్త :**

మండల కేంద్రంలో అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం ను సీజ్ చేస్తున్నట్లు ఎస్సై వీరన్న తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్టు షాపుల్లో మద్యం అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు



# కాల్చితే నిస్సారం..కలియదున్నితే భూసారం

మోతె నవంబర్ 29(ప్రభాత వార్త.





.వానాకాలం సీజన్ లో మోతె మండలం లో సుమారు 23 వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. యంత్రాలతో కోతలు చేపట్టారు. పొలాల్లో వరి కొయ్యలతో పాటు పంట వ్యర్థాలు మిగిలిపోయాయి. వీటిని కలియదున్నాలంటే చాలా సమయం పడుతుందని, ఖర్చుతో కూడుకున్నదని రైతులు భావిస్తున్నారు. ఒక్కసారి మంట అంటిస్తేసరిపోతుంది, గంటలో కాలిపోతుందనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

### ఇలా చేస్తే మేలు..

..పొలాన్ని రొటవెటర్ తో కలియదున్నాలి. వరి కోయ్యలు చిన్నచిన్న ముక్కలుగా మారు తాయి.ఎకరానికి 50 కిలోల సూపర్ పాస్పేట్ లో 20 కేజీ ల యూరియా కలిపి చల్లి దున్నితే రెండు వారాల్లో కుళ్లిపోయి భూమిలో కలిసిపోయి భూసారని పెంచుతుంది.

### కలిగే నష్టాలు...

భూసారం పూర్తిగా దెబ్బతింటుంది. తేమను కలిగి ఉండే మట్టి తన సహజ గుణాన్ని కోల్పోతుంది.నేలలో సహజసిద్ధంగా ఉండే సూక్ష్మజీవులు, మిత్ర పురుగులు నశిస్తాయి.నత్రజని లాంటి పోషక పదార్థాలు క్షీ ణిస్తాయి. కొన్నేళ్లుగా భూమిలోని భూసారమంతా తగ్గిపోవడంతో సాగుకు పనికి రాకుండా పోతుంది.కాల్చడం తో వచ్చే దట్టమైన పొగతో రైతు ఆరోగ్యం దెబ్బతింటుంది.మంటలు పెద్దవి అయితే బోరు బావుల వద్ద పైపులు , స్టార్టర్లు,విద్యుత్తు తీగలు ప్రమాదవశాత్తు కాలిపోయే అవకాశం ఉంది.

### రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

**అరుణ,** మోతె. మండల వ్యవసాయాధికారి

ౖతులకు అవగాహన కల్పిస్తున్నాం. కాల్చడం ద్వారా భూసారం కోల్పోయి పంట దిగుబడులు తగ్గుతాయి. వరి కొయ్యలను కాల్చితే పర్యావరణానికి హాని కలుగుతుంది.రైతులు చైతన్యవంతులై సాగు ఖర్చులు తగ్గించుకునే విధానాలు పాటించాలి.

## నామినేషన్ ప్రక్రి ఎన్నికల సంఘం ఆదేశాలను తూ. చా తప్పకుండా పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే రెండవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. నేటి నుంచి డిసెంబర్ 2 వ తేదీ వరకు..భువనగిరి,బీబీనగర్,పోచంపల్లి, వలిగొండ, రామన్న పేట మండలాలకు సంబంధించిన 150 గ్రామపంచాయతీలు, 1332 వార్డులకు జరిగే రెండవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారని తెలిపారు.నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుంచి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటుమూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని తెలిపారు.

## అర్వపల్లి లో నామినేషన్ల హడావిడి

**- ప్రధాన పార్టీలతో పాటు రెబెల్ అభ్యర్థుల ఎంట్రీ**

జాజిరెడ్డిగూడెం నవంబర్ 29 (ప్రభాత వార్త)

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల చివరి రోజున అర్వపల్లిలో ఉద్వేగభరిత వాతావరణం నెలకొంది. ప్రధాన రాజకీయ పార్టీలు, స్వతంత్రులు, రెబెల్ అభ్యర్థులు అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు.నామినేషన్ కేంద్రం వద్ద ఉదయం నుంచి అభ్యర్థులు, అనుచరులు భారీగా తరలివచ్చి కనిపించారు. డప్పులు, నినాదాలు, ర్యాలీలతో గ్రామం ఎన్నికల సంబరాలను తలపించింది.ప్రత్యేకంగా అర్వపల్లి పంచాయతీలో రసపందులాట కొనసాగుతోంది. సర్పంచ్ అభ్యర్థుల మధ్య పోటి ఆసక్తికరంగా మారగా, వార్డ్ సభ్యుల పదవులకు కూడా పెద్ద సంఖ్యలో పోటీలు రావడంతో అక్కడ రాజకీయ శక్తిపరీక్ష జరిగేలా కనిపిస్తోంది..గ్రామంలోని పలు వార్డుల్లో కోళాహల పరిస్థితులు నమోదయ్యాయి. ఒకే కుటుంబం, ఒకే వర్గానికి చెందిన పలువురు పోటీ చేయడంతో ఎన్నికల పోరు మరింత ఉత్కంఠభరితంగా మారింది.ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు విశేష ఏర్పాట్లు చేశారు. బందోబస్తు విధుల్లో పోలీసులు, ప్యాట్రోలింగ్ టీంలను నియమించి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు, అభ్యర్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల కోసం బైండోవర్ చర్యలు

**ఎస్పీ నరసింహ ఐపీఎస్**

జాజిరెడ్డిగూడెం నవంబర్ 29 (ప్రభాత వార్త:

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో గ్రామపంచాయతీ తొలి విడత నామినేషన్ల నేపథ్యంలో అర్వపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కుంచమర్తి, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి నరసింహ ఐపీఎస్ గ్రామ ప్రజలు, నామినేషన్ అభ్యర్థులతో మాట్లాడి ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ఎన్నికల సమయంలో గొడవలు, విభేదాలు, ప్రతిష్టంభనల వాతావరణం సృష్టించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో సమస్యలు సృష్టించిన వారిపై ఐదు లక్షల రూపాయల పూచికత్తుతో బైండోవర్ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఐదు లక్షల జరిమానా తప్పదని స్పష్టం చేశారు."ఎన్నికలు వచ్చిపోతుంటాయి.. కానీ గ్రామంలో జీవించేది మనమే. అందరూ కలిసిమెలిసి ఉండాలి. స్వేచ్ఛగా, ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించండి"



అని ఎస్పీ్ప నరసింహ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, నాగారం సీఐ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, స్థానిక ఎస్సై సైదులు, పోలీసులు మరియు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఘట్టం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగియడంతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. నామినేషన్ పత్రాలు సమర్పించిన అభ్యర్థులు ఇప్పుడు ప్రచార యుద్ధానికి సిద్ధమవుతుండగా, పార్టీ నాయకత్వం మాత్రం అసంతృప్తులను బుజ్జగించే పనిలో బిజీగా మారింది.

### పోటీ పోటీగా నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు.

..నామినేషన్ చివరి రోజు వరకు అభ్యర్థుల రద్దీ కనిపించింది. ఎవరు పోటీ చేయాలి? ఎవరికీ స్థానిక మద్దతు ఎక్కు? అనే లెక్కలు చూసుకుంటూ వివిధ పార్టీల కార్యకర్తలు ఎన్నికల కార్యాలయాల వద్ద వేడెక్కిన వాతావరణం కనిపిస్తుంది .కొన్ని చోట్ల అనూహ్యంగా కొత్త అభ్యర్థులు రంగంలోకి దిగడంతో పోటీ మరింత కఠినంగా మారింది.

### ఆది నాయకత్వం 'డ్యామేజ్ కంట్రోల్'లో..

.పార్టీ టిక్కెట్ల కేటాయింపులో అనేక చోట్ల అసంతృప్తి వెల్లువెత్తడంతో పార్టీ ప్రధాన నేతలు వ్యక్తిగతంగా జోక్యం చేసుకుంటున్నారు. తప్పుకున్నారేమోనని భావించిన నేతలను మొగ్గుచూపిస్తూ, ఇద్దరి మధ్య రాజీ కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇక మరోవైపు, టిక్కెట్లు రాకపోతే ఏ క్షణానైనా తిరుగుబాటు మంటలు ఎగసిపడే అవకాశంతో నాయకత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

### కాంగ్రెస్ ,బీఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ..

.జిల్లా రాజకీయాల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల , ప్రతి సవాళ్ల సమస్య కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇదిలా ఉంటే కొన్ని గ్రామపంచాయతీల్లోపాత నాయకుల వర్సెస్ కొత్తగా ఎదుగుతున్న నేతల మధ్య పోటీ తారస్థాయికి చేరింది. తాము అధికారంలో లేని నాటి నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేశామని ఒక వర్గం వాదిస్తుండగా,తాము గత అసెంబ్లీ ఎన్నికల్లో కంటిమీద కునుకు పాటు లేకుండా శ్రమించినామని కొత్తగా పార్టీలో చేరిన మరొక వర్గం అగ్ర నేతల వద్దా ప్రస్తావిస్తుండడంతో పార్టీ పరంగా ఎవరికి ఆశీస్సులు ఇవ్వాలో అంత చిక్కని సమస్యలు నెలకొన్న సంఘటనలు సైతం లేకపోలేదు. రాజాపేట మండలంలో చల్లూరు ,రేణికుంట, బొందుగుల, నేమిలే ,బేగంపేట, నరసాపురం గ్రామాల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య ప్రధాన పోటీ నెలకొన్నది. రాజాపేట మండల కేంద్రంలో మాత్రం త్రిముఖ పోటీ ఏర్పడింది. ఇక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్ దీటుగా బిజెపి అభ్యర్థి సైతం గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలుస్తుంది. అదే ఆత్మకూరు మండలంలో ఆత్మకూరు పల్లెర్ల కూరెళ్ళ కొరటికల్ తదితర గ్రామాల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొన్నది. ఇక్కడ ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతోనే బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే బొమ్మలరామారం మండలంలో బొమ్మలరామ్నార, సోలిపేట ప్యారారం ,మర్యాల, నాగినేనిపల్లి రామలింగంపల్లి ,పర్వతాపురం చీకటిమామిడి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఈ మండలంలో ఇండిపెండెంట్ అభ్యర్థుల సైతం గెలుపొందే అవకాశాల సైతం మెరుగ్గా కనిపిస్తున్నాయి.కాగామండల స్థాయిలో ఆధిపత్యం కోసం పోరు కారణాల వల్ల పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### కొన్ని మండలాల్లో త్రిముఖ పోటీ.

.బీజేపీ కూడా కొన్ని కీలక గ్రామాల్లో బలంగా పనిచేయడంతో త్రిముఖ పోటీ నెలకొంది.కొన్ని గ్రామాల్లో ప్రాంతీయ నాయకుల ప్రభావం, వ్యక్తిగత ఆధిపత్యం, స్థానిక సమీకరణాలు ఈ ఎన్నికలను మరింత రసవత్తరంగా మార్చుతున్నాయి.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364